ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ మూస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

WEDNUSDAY 24TH DECMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 264 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 24 డిసెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 264 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఆన్‌లైన్ ట్రేడింగ్ పట్ల జాగ్రత్త పడాలి

- అనుమనిత గ్రూపులకు ఆకర్శితులు కావద్దు
- పంజాబ్ మాజీ ఐపిఎస్ ఉదంతంతో క్రైమ్ పోలీసుల హెచ్చరిక

హైదరాబాద్,డిసెంబర్23ఆన్‌లైన్ ట్రేడింగ్ పట్ల జాగ్రత్త పడాలని, అనుమనిత గ్రూపులకు ఆకర్శితులు కావద్దని, పంజాబ్ మాజీ ఐపిఎస్ ఉదంతంతో క్రైమ్ పోలీసుల హెచ్చరిక చేశారు. సోషల్ మీడియా, టెలిగ్రామ్, వాట్సప్ గ్రూపుల ద్వారా ఆన్‌లైన్ ట్రేడింగ్, ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌లు గణనీయంగా పెరుగుతున్నాయి. క్రిప్టో కరెన్సీ, ఫారెక్స్, స్టాక్ ట్రేడింగ్‌లో అత్యధిక లేదా గ్యారంటీ లాభాల పేరు చెప్పి సైబర్ నేరగాళ్లు అమాయకులకు టోకరా వేస్తున్నారు. బాధితులను ఆకర్షించి, వెబ్‌సైట్లు, ట్రేడింగ్ డాష్‌బోర్డులు, యాప్స్ ద్వారా నకిలీ లాభాలు చూపిస్తూ మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ప్రలోభ పెడుతున్నారు.



## తెలంగాణకు స్పష్టమైన విజన్ తెలంగాణ రైజింగ్

- అన్ని శాఖలకు సంబంధించి పాలసీ క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు
- ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట ఉద్యోగుల వివరాలు ఇవ్వండి
- అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు తరలించండి
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు

హైదరాబాద్,డిసెంబర్23 (అక్షరం న్యూస్)

ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయింది. ఈ రెండేళ్లలో కొన్ని విజయాలు సాధించాం. కొన్ని ప్రణాళికలు రూపొందించుకున్నాం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ లాంటి వివిధ శాఖలకు సంబంధించి ఒక పాలసీ లేకపోవడంతో కొన్ని

మిగతా 2వ పేజిలో..

# కెసిఆర్ ధోరణి మార్చుకో

- తోలు వలుస్తామంటే ఎవ్వరూ భయపడరు
- అలాంటి వారికి ప్రజలే బుద్ధి చెబుతారు
- ఘాటుగా స్పందించిన డిప్యూటి సిఎం భట్టి

ఖమ్మం,డిసెంబర్23 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. శాసనసభకు వచ్చే ధైర్యం లేని వారు, బయట ఉండి అడ్డగోలుగా మాట్లాడటం తగదని ఆయన హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వంపై భారత రాష్ట్ర సమితి నేతలు విషం కక్కుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు పెడుతున్నామని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయట్లేదని వివరించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం ఏడా రూ.12,500 కోట్లు విద్యుత్‌శాఖకు ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు. తోలు తీస్తామని బీఆర్ఎస్ నేతల మాదిరిగా దిగజారి మాట్లాడలేమన్నారు. అలాంటి



వ్యాఖ్యలు చేసిన వారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. రెండేళ్లుగా అసెంబ్లీకి రాని కేసీఆర్.. మీడియా సమావేశంలో ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు. శాసనసభకు రావడానికి కేసీఆర్ భయపడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన గొప్ప తీర్పు అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలోని 85 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ భారీ ఆధిక్యతతో ఉంది. గతంలో ఏ రాజకీయ పార్టీని కూడా

మిగతా 2వ పేజిలో..

# శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

- వైకుంఠ ఏకాదశికి పకడ్బందీగా ఏర్పాట్లు
- దర్శనాల్లో సామాన్య భక్తులకే పెద్ద పీట
- తొలి మూడు రోజులు టోకెన్ ఉన్న భక్తులకే దర్శనం
- చివరి ఏడు రోజుల్లో సర్వ దర్శనం
- టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్

తిరుమల,డిసెంబర్23 (అక్షరం న్యూస్)

తిరుమల శ్రీవారి ఆలయంలో 30 తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి

మిగతా 2వ పేజిలో..



# బంగారం వెండి ధరలు మరంత దూకుడు

హైదరాబాద్,డిసెంబర్23 పసిడి ధరల పరుగు అడ్డూ అదుపు లేకుండా కొనసాగుతోంది. రోజురోజుకూ పెరగడమే తప్ప తగ్గడం జరగడం లేదు. దేశీయంగా సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి ధర ఒక్కరోజులోనే రూ.2,650 మేర పెరిగి రూ.1,40,850కు చేరింది. సోమవారం 99.9 స్వచ్ఛత కలిగిన పసిడి రూ.1,38,200గా ఉంది. ఇక హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో మంగళవారం సాయంత్రానికి 10 గ్రాముల ధర రూ.1,40,820 పలుకుతోంది. ఈ ఒక్క ఏడాదిలోనే బంగారం రూ.61,900 పెరిగింది. 2024 డిసెంబర్ 31న 10 గ్రాముల పసిడి రూ.78,950గా ఉండగా.. నేడు 78 శాతం పెరిగి రూ.1.50 లక్షల దిశగా దూసుకెళ్తోంది.మరోవైపు వెండి కూడా సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. దిల్లీలో కిలో వెండి ధర ఒక్కరోజులోనే రూ.2,750 పెరిగి రూ.2,17,250కి చేరింది. ఈ ఒక్క క్యాలెండర్ సంవత్సరంలో వెండి దాదాపు రూ.1,27,550 పెరిగింది. గతేడాది డిసెంబర్ 31 నాటికి కిలో వెండి ధర రూ.89,700గా ఉంది. అంటే దాదాపు 142.2 శాతం వృద్ధి నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సు 4,500 డాలర్లకు సమీపించడంతో దేశీయంగా అదే స్థాయిలో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. మరోవైపు వెండి సైతం అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు తొలిసారి 70 డాలర్ల మార్కు దాటింది.వచ్చే ఏడాది మరోసారి అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత పెడుతుందన్న అంచనాలతో సురక్షిత పెట్టుబడి సాధనాలుగా మదుపర్లు భావిస్తుండడంతో బంగారం, వెండి ధరలు పెరుగుతున్నాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ పేర్కొన్నారు. దీనికి భౌగోళిక అనిశ్చితులు కూడా తోడయ్యాయని పేర్కొన్నారు.




# హెచ్-1బీ వీసా ఎంపిక పక్రియలో కీలక మార్పులు

- ఉద్యోగుల జీతాల ఆధారంగా ప్రాధాన్యం
- ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్

వాషింగ్టన్,డిసెంబర్23 ( (అక్షరం న్యూస్)

విదేశీ ఉద్యోగులకు ఇచ్చే హెచ్-1బీ వీసా ఎంపిక పక్రియలో కీలక మార్పులకు అమెరికా ఇప్పటికే సిద్ధమైంది. దీనికి సంబంధించి హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ ఇప్పటికే ప్రతిపాదనలు

మిగతా 2వ పేజిలో..

# దమ్ముంటే సహకార ఎన్నికలు నిర్వహించండి

- నామినేటెడ్ పద్ధతిలో భర్తీకి సర్కార్ యత్నం
- ఓటు వేసే సమయమొస్తే రైతులు కర్రుకాల్చి వాతలకు సిద్ధం
- నల్లగొండలో సర్పంచ్‌ల తో సమావేశంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్



నల్లగొండ,డిసెంబర్23 కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన '420' హామీలను అమలు చేయలేక, ప్రజలకు ముఖం చూపించలేక సహకార ఎన్నికల నిర్వహణ నుంచి తప్పించుకుంటోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ సర్కారు నామినేటెడ్ పద్ధతిలో 'సహకార' పదవులు నింపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రైతులకు ఓటేసే అవకాశం ఇస్తే కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయయని అన్నారు. జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలను కూడా ప్రభుత్వం భయంతోనే వాయిదా వేస్తోందని విమర్శించారు.నల్లగొండ జిల్లాలో సర్పంచులు, వార్డు మెంబర్‌ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. కార్యకర్తలకు దిశానిర్దేశంచేస్తూ.. అర్జునుడు చిలుక కన్నును లక్ష్యంగా చేసుకున్నట్టు.. మన దృష్టి కూడా కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల అమలుపైనే ఉండాలని కేటీఆర్ సూచించారు. ఎన్ని కేసులు పెట్టినా, జైలుకు పంపినా భయపడేది లేదని, నల్లగొండ, మహబూబ్‌నగర్ రైతాంగానికి న్యాయం జరిగే వరకు మన పోరాటం ఆగవద్దని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా మంత్రులకు సాగునీటిపై కనీస అవగాహన లేదని, అబద్దాలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కేసీఆర్ లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పే సత్తా ప్రభుత్వానికి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. నల్లగొండ జిల్లాలో జరిగిన సర్పంచులు, వార్డ్ మెంబర్‌ల అభినందన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం 90 శాతం పూర్తిచేస్తే.. మిగిలిన 10 శాతం పనులను కూడా

మిగతా 2వ పేజిలో..

# న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు

- మద్యం తాగా డ్రైవింగ్ చేస్తే పదివేల జరిమానా
- అధికారులతో సమీక్షించిన కమిషనర్ సజ్జన్నార్

హైదరాబాద్,డిసెంబర్23 (అక్షరం న్యూస్)

నూతన సంవత్సరం సందర్భంగా భాగ్యనగరంలో పలు ఆంక్షలు విధిస్తున్నట్లు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంగళవారం క్రిస్మస్, వైకుంఠ ఏకాదశి, న్యూ ఇయర్ బందోబస్తుపై టీజీఐసీసీసీలో పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీపీ సజ్జనార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులకు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. నగరంలోని హాట్ స్పాట్లు, నేరప్రాంతాల్లో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. నూతన సంవత్సరం వేడుకల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం నుంచి నగరవ్యాప్తంగా డ్రంకెన్ డ్రైవ్

మిగతా 2వ పేజిలో..

# శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

➤ మొదటి పేజీ తరువాయి

తదితర వస్తువులను పవిత్రమైన పరిమళ జలాన్ని ప్రోక్షణ చేసి, నీటితో శుభ్రం చేశారు. ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈ సందర్భంగా ఆలయం వెలుపల ఈవో అనిల్ కుమార్ సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ, సాధారణంగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి టీటీడీ చేసిన ఏర్పాట్ల గురించి ఈవో మాట్లాడుతూ డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది నిర్వహించనున్న వైకుంఠ ద్వార దర్శనాల కోసం పగడ్బంది ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రెండు నెలలుగా అధికార యంత్రాంగం తనిఖీలు నిర్వహించి ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, భద్రతా ఏర్పాట్లు, అన్న ప్రసాదాలు, వసతి, క్యూ లైన్ల నిర్వహణ, పార్కింగ్ సౌకర్యాలపై ప్రణాళికలు సిద్ధం చేశారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం మేరకు వైకుంఠ ఏకాదశిపై ప్రత్యేక బోర్డు సమావేశం నిర్వహించి సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. డిసెంబర్ 30న వైకుంఠ ఏకాదశి, 31న వైకుంఠ ద్వాదశి, జనవరి 1వ తేదీలకు సామాన్య భక్తులకు ఈ-డిప్ విధానం ద్వారా దర్శన టోకెన్లు కేటాయించామన్నారు. భక్తులందరికీ అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఐదు రోజుల పాటు ఈ-డిప్ రిజిస్ట్రేషన్ కు అవకాశం కల్పించామన్నారు. దాదాపు 24 లక్షల మంది భక్తులు ఈ-డిప్ కు రిజిస్ట్రేన్ చేసుకోగా మొదటి మూడు రోజులకు 1.89 లక్షల భక్తులను ఈ-డిన్ ద్వారా ఎంపిక చేసి టోకెన్లు కేటాయించామని తెలిపారు. ఈ మూడు రోజులకు టోకెన్లు పొందిన భక్తులకు నిర్దేశిత తేది, సమయాన్ని కేటాయించడం జరిగిందని, ఆ సమయం ప్రకారమే భక్తులు దర్శనానికి వస్తే ఎలాంటి ఇబ్బంది కలగకుండా రెండు గంటల్లోనే దర్శనభాగ్యం కలుగుతుందని అన్నారు. ఈ-డిప్ ద్వారా టోకెన్ పొందలేని భక్తులు జనవరి 2 నుండి 8వ తేది వరకు సర్వ దర్శనం క్యూ లైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. మొదటి మూడు రోజులు మాత్రమే ఈ-డిప్ విధానంలో టోకెన్లు కేటాయించామని, చివరి ఏడు రోజులు భక్తులు నేరుగా తిరుమలకు వచ్చి సర్వ దర్శనం క్యూలైన్ల ద్వారా వైకుంఠ ద్వార దర్శనాలు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. అదేవిధంగా జనవరి 2 నుండి 8వ తేది వరకు రోజుకు 15 వేల రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను, 1500 శ్రీవాణి దర్శన టికెట్లను ఆన్ లైన్ లో విడుదల చేశామని చెప్పారు. తిరుపతి, తిరుమల స్థానికులకు స్థానికుల కోటా కింద జనవరి 6,7,8 తేదీల్లో రోజుకు 5వేల టోకెన్లు జారీ చేయనున్నట్లు తెలియజేశారు. వైకుంఠ ద్వార దర్శనాలకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే కారణంగా చంటి పిల్లల తల్లిదండ్రులు, వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, డిఫెన్స్ వంటి ప్రత్యేక దర్శనాలను రద్దు చేశామని చెప్పారు. శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్న ప్రసాదాలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. భద్రతకు సంబంధించి 3500 మంది పోలీసులు, 1150 మంది టీటీడీ విజిలెన్స్ సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పరిస్థితిని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకుని భక్తులు వేచి ఉండే సమయాన్ని తగ్గించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడతామన్నారు. భక్తులందరూ టీటీడీ సూచనలు పాటిస్తూ సంయమనంతో స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపా కటాక్షాలకు పాత్రులవ్వాలని ఈవో తెలియజేశారు.

### జనవరి 2 నుంచి టోకెన్లు లేకున్నా దర్శనానికి అనుమతి

వైకుంఠద్వార దర్శన ఏర్పాట్ల కోసం రెండు నెలలుగా పనిచేస్తున్నామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. గత అనుభవాల దృష్ట్యా ప్రభుత్వం సబ్‌కమిటీలను ఏర్పాటు చేసిందన్నారు. సామాజిక మాధ్యమాల్లో ట్రోల్స్‌పై బీఆర్ నాయుడు స్పందించారు. టోకెన్లు లేకుంటే తిరుమలకు రానివ్వరంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. అలాంటి ప్రచారాలను నమ్మవద్దని భక్తులకు విజ్ఞప్తి చేస్తున్నా. తిరుమలకు వచ్చే వారికి అనుమతి నిరాకరించే హక్కు ఎవరికీ లేదు. టోకెన్లు ఉన్న భక్తులనే దర్శనానికి అనుమతిస్తామని చెప్పాం. జనవరి 2 నుంచి టోకెన్లు లేకున్నా దర్శనానికి అనుమతిస్తాం. తిరుమలలో ఈనెల 30 నుంచి వచ్చే నెల 8 వరకు వైకుంఠద్వార దర్శనం అని తితిదే ఛైర్మన్ వివరించారు.

## పవన్ ఎవరిని బెదరించలనుకుంటున్నారు?

### మండిపడ్డ మాజీమంత్రి పవన్ కళ్యాణ్

గుంటూరు,డిసెంబర్23 ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ రాజకీయ ప్రవర్తనపై వ్యంగ్యంగా స్పందిస్తూ, ఆయనది ఓపెనింగ్‌లో ఓవర్ యాక్షన్, ఇంటర్వెల్‌లో డల్, చివరిలో కన్ఫ్యూజన్ అంటూ విమర్శించారు. పవన్ కల్యాణ్‌లో ఎవరినో బెదిరించాలనే భావన కనిపిస్తోందని అంబటి ఆరోపించారు. పవన్‌ను ఎవరైనా విమర్శించారా? లేక వైసీపీపై ఎందుకు దూషణలు చేస్తున్నారని ప్రశ్నించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లపై తీవ్ర ఆరోపణలు చేశారు. మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరంగా మార్చి వారి జేబులు నింపుకుంటున్నారని విమర్శించారు అంబటి. ఈ అంశాన్ని ప్రజలకు తెలియజేయడానికి వైసీపీ కోటి సంతకాలు సేకరించిందని తెలిపారు. మెడికల్ కాలేజీల స్కాంలో బాగస్వామ్యం ఉంటే జైలుకు పంపుతామని వైఎస్ జగన్ ఇప్పటికే స్పష్టం చేశారని అంబటి గుర్తు చేశారు. ఈ స్కాంల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే పవన్ కల్యాణ్ మాట్లాడుతున్నారా? అని అనుమానం వ్యక్తం చేశారు. చంద్రబాబుతో పదిహేను ఏళ్లు కలిసి ఉంటామని పవన్ కల్యాణ్ చెప్పడాన్ని అంబటి తప్పుబట్టారు. ప్రపంచంలో ఇంతకాలం ఒప్పందాలు రాసుకునే రాజకీయ పార్టీలు ఉండవని వ్యాఖ్యానించారు అంబటి రాంబాబు.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా బియ్యం అక్రమ రవాణా ఆగలేదని, అందులో మంత్రి నాదెండ్ల మనోహర్‌కు వాటాలు వస్తున్నాయంటూ సంచలన ఆరోపణలు చేశారు. పవన్ కల్యాణ్ ప్రాణత్యాగానికి సిద్ధమని చెప్పడాన్ని ఎద్దేవా చేస్తూ, ఆయన్ను అల్లూరి సీతారామ రాజుతో లేదా నక్సలైట్‌తో పోల్చడం సరైంది కాదన్నారు. చంద్రబాబు, లోకేష్ అవినీతిలో భాగస్వాములు కాదని పవన్ స్పష్టం చేయగలరా? అని ప్రశ్నించారు. అమరావతి భూముల స్కాం సహా పలు స్కాంలపై వైసీపీ మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత విచారణ జరుపుతామని అంబటి హెచ్చరించారు. లోకేష్ తీసుకొచ్చిన రెడ్ బుక్‌కు పవన్ మద్దతు ఇస్తున్నారని, ఆ రెడ్ బుక్‌కు చివరికి వాళ్లే బలయ్యే ప్రమాదం ఉందని అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.

## తెలంగాణకు స్పష్టమైన విజన్ తెలంగాణ రైజింగ్

➤ మొదటి పేజీ తరువాయి

సమస్యలు వచ్చాయన్నారు. అందుకే ముఖ్యమైన విభాగాలకు ఒక పాలసీని తీసుకున్నాం. రాష్ట్రానికి ఒక పాలసీ ఉండాలని తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశామన్నారు. రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. స్పష్టమైన విధి విధానాలతో మేము ముందుకు వెళ్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని శాఖల ఉన్నతాధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆయా శాఖల్లో పనులు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. శాఖల మధ్య సమన్వయంపై కీలక సూచనలు చేశారు. ప్రతీ సెక్రటరీ వారి వారి శాఖల్లో ఉన్న రెగ్యులర్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించి పూర్తి వివరాలు జనవరి 26వ తేదీలోగా సీఎస్‌కు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందాల్సిన జీతాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం అందుతున్నాయో లేదో సంబంధిత శాఖల హోచ్‌వోడీలు వెరిఫై చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. పక్రియను జనవరి 26వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. జనవరి 26వ తేదీలోపు అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను వెంటనే ఖాళీ చేసి ప్రభుత్వ భవనాల్లోకి మారాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. '

## కొత్తగూడెం ఏరియాలో అన్ని మైన్స్, డిపార్ట్మెంట్స్ నందు సింగరేణి "డే" ను బహిష్కరించిన గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి





భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 23/ అక్షరం న్యూస్ – డిసెంబర్ 23 సింగరేణి దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మంగా నిర్వహించే వేడుకను, నామమాత్రంగా నాలుగు గోడలకు మాత్రమే పరిమితం చేయడాన్ని నిరసిస్తూ కొత్తగూడెం ఏరియా లో అన్ని మైన్స్ మరియు డిపార్ట్మెంట్స్ నందు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపి,సింగరేణి ఆవిరాహే దినోత్సవాన్ని బహిష్కరించిన గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి, సింగరేణి డే వేడుకల పట్ల ఆర్థిక ఆంక్షలు విధిస్తూ నిధులు కుదించి, వేడుకలు ఘనంగా నిర్వహించకుండా జీ ఏం ఆఫీస్ వరకే పరిమితం చేయడం పట్ల ఆగ్రహించరు, కార్మికులను,కార్మిక కుటుంబాలను అవమానపరిచిన సింగరేణి యాజమాన్యంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు,136 సంవత్సరాల చరిత్రకలిగాన సింగరేణినీ పరిమిత స్థాయిలో వేడుకలు గతంలో ఆవిరావే వేడుకలు ఘనంగా నిర్వహించ గా, ఈసారి పరిమిత స్థాయిలో జరపడం. నిధులను సైతం భారీగా తగ్గించడం, జీఎం కార్యా లయాల్లోనే వేడుకలు నిర్వహించడంపైకార్మిక కుటుంబాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు, గతం నుంచి వస్తున్న సంప్రదాయాలకు విలువ తగ్గిందని,కార్మికుల కార్మిక కుటుంబాలను అవమానించడంపై గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి మండిపడ్డారు.కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వి. మల్లికార్జున్ రావు,సహాయ కార్యదర్శి గట్టయ్య, ఆఫీస్ బ్యారర్స్ సందబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, హీరాలాల్, గుమ్మడి వీరయ్య,నాయకులు, రాజపూడి సంబమూర్తి,మధుక ృష? ఏం ఆర్ కే ప్రసాద్,కమల్, మెంగెన్ రవి, సురేందర్,మురళి, వినయ్, లిఖిత్, అవినాష్, రాజేందర్రాజేష్, నాగరాజు, భుక్య రమేష్, సాయిపవన్, అప్పారావు, ఆకుల శ్రీనివాస్, జడల ప్రకాశ్, రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.



# హెచ్-1బీ వీసా ఎంపిక పక్రియలో కీలక మార్పులు

➤ మొదటి పేజీ తరువాయి

రూపొందించగా.. వాటిపై తుది సమీక్ష మొదలైంది. నైపుణ్యం, వేతనాల ఆధారిత లాటరీ వ్యవస్థ కోసం రూపొందించిన నిబంధనలను 'ఆఫీస్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ బడ్జెట్' సమీక్షిస్తోంది. ఈ మేరకు ఇమిగ్రేషన్ సంస్థ ఫ్రాగోమెన్ నివేదికను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. నిపుణులైన కార్మికులు మాత్రమే దేశంలోకి వచ్చేలా, అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించేలా అగ్రరాజ్యం ఈ కొత్త మార్పులు తీసుకురానుంది. ప్రస్తుతం హెచ్-1బీ వీసాల జారీకి కంప్యూటరైజ్డ్ లాటరీ విధానాన్ని అనుసరిస్తుండగా.. ఇకపై వెయిటెడ్ సెలక్షన్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టనున్నారు. దీని ప్రకారం.. ఉద్యోగి వేతన స్థాయిని అనుసరించి రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యం కల్పించడం, వేతన వర్గీకరణ ఆధారంగా దరఖాస్తులను విభజించడం వంటివి చేయనున్నారు. అంటే.. ఇకపై అధిక వేతనం కలిగిన ఉద్యోగులకు హెచ్-1బీ వీసాలు ఎక్కువగా దక్కే అవకాశం ఉంది. ఫెడరల్ నిబంధనల మార్పుల పక్రియలో ఆఫీస్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ బడ్జెట్ సమీక్షను చివరిదశగా పరిగణిస్తారు. ఇక్కడ ఆమోదం పొందిన తర్వాత నిబంధనలు ఖరారు చేసి వాటిని ప్రకటిస్తారు. వీలైనంత త్వరగా ఈ రివ్యూను పూర్తి చేసి తుది నిబంధనలకు సంబంధించిన అడ్వాన్స్ కాపీని త్వరలోనే విడుదల చేయనున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది నుంచే హెచ్-1బీ వీసాల జారీకి ఈ కొత్త నిబంధనలను అమలుచేయాలని అమెరికా సర్కారు భావిస్తోంది. అయితే, దీనిపై ఇంకా అధికారిక ప్రకటనేదీ వెలువడలేదు.

## దమ్ముంటే సహకార ఎన్నికలు నిర్వహించండి

➤ మొదటి పేజీ తరువాయి

ఈ ప్రభుత్వం పూర్తిచేయలేదని విమర్శించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే కేసీఆర్ గర్జిస్తున్నారని, ఆయన గర్జనకు సమాధానం చెప్పలేక, ప్రజల దృష్టిని మళ్లించడానికి కేసుల పేరుతో నిరాధారమైన లీకులు ఇస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నిజంగానే మేలుచేసి ఉంటే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించేదని, కానీ ఓటమి భయంతో ప్రభుత్వం వెనకడుగు వేస్తోందని విమర్శించారు. నామినేటెడ్ పద్ధతిపై ఆయన ధ్వజమెత్తారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను చూసి భయంతో ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లడంలేదని, నామినేటెడ్ పద్ధతిలో పదవులను భర్తీ చేస్తూ కాలక్షేపం చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికలు పెడితే రైతులు తగిన బుద్ధి చెబుతారనే భయం ముఖ్యమంత్రిలో ఉందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయదారులు, కూలీలు ప్రభుత్వంపై తీవ్ర కోపంతో ఉన్నారని, ఆ ప్రభావం ఇప్పటికే సర్పంచ్ ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. రైతుబంధు, కౌలు రైతులకు ఆర్థిక సాయం, రైతు కూలీలకు నెలకు వెయ్యి రూపాయల భరోసా వంటి హామీలను ప్రభుత్వం విస్మరించిందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే కేసీఆర్‌పై నిరాధారమైన కేసుల లీకులు ఇస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే.. రైతులకు మంచి చేశామన్న నమ్మకం ఉంటే.. సహకార ఎన్నికలు పెట్టాలని సవాల్ విసిరారు. ఎన్నికల నుంచి కాంగ్రెస్ ఎన్ని రోజులు తప్పించుకున్నా, ప్రజాక్షేత్రంలో ఆ పార్టీని నిలదీయడం ఖాయమని కేటీఆర్ స్పష్టంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపట్ల చిత్తశుద్ధితో ఉంటే వెంటనే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ కేవలం కాలక్షేప రాజకీయాలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రికి దమ్ముంటే, కేసుల గురించి వెనుక నుండి లీకులు ఇవ్వడం మానేసి, నేరుగా కెమెరా ముందుకు రావాలని, ఏ కేసు పెడుతున్నారో చెప్పాలని సవాల్ విసిరారు. హోంమంత్రి కూడా ఆయనే కాబట్టి ధైర్యంగా ముందుకు వచ్చి మాట్లాడాలని, శిఖండి రాజకీయాలు చేయడం తగదని విమర్శించారు. ప్రజా ప్రయోజనాలకంటే కేవలం కేసుల చుట్టూనే ప్రభుత్వాన్ని తిప్పుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, భూపాల్ రెడ్డి, రవీంద్ర కుమార్ నాయక్, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. వీరితోపాటు మాజీ ఎంపీ లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, నాయకులు చెరుకు సుధాకర్, ఒంటెద్దు నరసింహారెడ్డి, ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు.

## కెసిఆర్ ధోరణి మార్చుకో

➤ మొదటి పేజీ తరువాయి

ప్రజలు ఇంత పెద్ద ఎత్తున దీవించలేదు. ఇందిరమ్మ రాజ్యం ప్రజల పక్షాన నిలబడటం వల్లే ప్రజలు స్వచ్ఛందంగా మాకు మద్దతు ఇస్తున్నారు అని ఆయన వివరించారు. ముఖ్యంగా 65 శాతం సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ చేసిన 'తోలు వలుస్తాం' అనే వ్యాఖ్యలను భట్టి తీవ్రంగా ఖండించారు. తోలు తీసుకునే ఉద్యోగం నువ్వు ఎప్పుడు తీసుకున్నావు కేసీఆర్? పదిమందిని కూర్చోబెట్టుకొని తోలు వలుస్తానంటే ఇక్కడ ఎవరూ భయపడే వారు లేరు. నువ్వు అడ్డగోలుగా మాట్లాడినా, మేము మాత్రం దిగజారి ప్రవర్తించము. మా అభివృద్ధి చాటల ద్వారానే మీకు సమాధానం చెబుతాం' అని భట్టి వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకుడిగా శాసనసభకు వచ్చి ప్రజల సమస్యలపై మాట్లాడాల్సిన బాధ్యతను కేసీఆర్ విస్మరిస్తున్నారని ఆయన విమర్శించారు. సభకు వచ్చే ధైర్యం లేకనే బయట ఉండి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. గతంలో జరిగిన ఎన్నికలకు, ఇప్పుడు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలకు చాలా తేడా ఉందని భట్టి విక్రమార్క అన్నారు. ఎటువంటి ఒత్తిడి లేకుండా, పూర్తి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించామని, అందుకు ప్రజలు ఓటు ద్వారా కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన మద్దతు ఇచ్చారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల కంటే మెరుగైన ఫలితాలను ప్రజలు ఇచ్చారని, ఇప్పటికైనా కేసీఆర్ తన ధోరణి మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల తీర్పును గౌరవించాల్సింది పోయి, విమర్శలకే పరిమితం కావడం ప్రతిపక్షాలకు తగదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు

## న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు

➤ మొదటి పేజీ తరువాయి

చెప్పుకొచ్చారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రి 100 ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ఉంటాయని.. జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తనిఖీల కోసం 7 ఎ÷-లాటూన్ల అదనపు పోలీస్ బలగాలు మోహరిస్తున్నట్లు వివరించారు సీపీ సజ్జనార్. మద్యం సేవించి వాహనం నడిపితే రూ.10 వేల జరిమానా, 6 నెలల జైలు శిక్షతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ శాశ్వతంగా రద్దు చేస్తామని హెచ్చరించారు. ర్యాష్ డ్రైవింగ్, వీలింగ్, రేసింగ్‌లపై జీరో టాలరెన్స్ ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీలకు వెళ్లేవారు డెసిగ్నేటెడ్ డ్రైవర్ లేదా క్యాబ్ వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. పబ్‌లు, హోటళ్లలో వేడుకలకు డిసెంబరు 31వ తేదీ అర్ధరాత్రి 1 గంట వరకే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు సీపీ సజ్జనార్. శబ్ద కాలుష్య నిబంధనలు ఉల్లంఘిస్తే సౌండ్ సిస్టమ్‌లు సీజ్ చేస్తామని హెచ్చరించారు. గంజాయి, మాదకద్రవ్యాలు, అశ్లీల నృత్యాలకు యాజమాన్యాలదే బాధ్యత అని చెప్పుకొచ్చారు. నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మహిళల భద్రతకు 15 షీ టీమ్స్ మఫ్టీలో నిఘా ఉంటాయని వివరించారు. 2026 వేడుకలు తీపి జ్ఞాపకాలుగా మిగలాలని సీపీ సజ్జనార్ సూచించారు.

## నిట్టూరు గ్రామ ఉపసర్పంచ్ రాజీనామా

- రెండో వార్డు, ఉపసర్పంచ్ పదవులకు మళ్లీ ఎన్నికలు



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 23 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామ ఉపసర్పంచ్‌గా ఎన్నికైన రెండో వార్డు సభ్యుడు నీలం లక్ష్మణ్ ప్రమాణ స్వీకారం చేసిన రోజే సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. అనూహ్యంగా జరిగిన ఈ పరిణామం గ్రామంలో తీవ్ర చర్చకు దారి తీసింది.

గ్రామస్తుల మధ్య సాగుతున్న చర్చల ప్రకారం రాజకీయ ఒత్తిడిల కారణంగానే నీలం లక్ష్మణ్ రాజీనామా చేసినట్టు సమాచారం. ప్రమాణ స్వీకారం పూర్తయిన వెంటనే రాజీనామా చేయడం వెనుక గల అసలు కారణాలపై స్పష్టత లేకపోయినా, రాజకీయ వర్గాల మధ్య విభేదాలే ప్రధాన కారణమని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. నీలం లక్ష్మణ్ సమర్పించిన రాజీనామాను మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) అధికారికంగా ఆమోదించారు. దీంతో నిట్టూరు గ్రామంలో రెండో వార్డు సభ్యుడి పదవితో పాటు ఉపసర్పంచ్ పదవులు ఖాళీగా మారాయి. ఈ నేపథ్యంలో రెండో వార్డు సభ్యుడి స్థానం భర్తీ చేయడంతో పాటు ఉపసర్పంచ్ పదవికి కూడా మళ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. గ్రామాభివృద్ధికి కీలకమైన ఉపసర్పంచ్ పదవి ఖాళీ కావడంతో పరిపాలనా పనులపై ప్రభావం పడకుండా అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో రాజకీయ చర్చలు మరింత వేడెక్కుతున్నాయి.

## ఆధ్యాత్మిక చాటుకున్న కార్యదర్శి



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 23/అక్షరం న్యూస్ :-

ఇంటికన్నె గ్రామంలో కొంతమంది అయ్యప్ప మాల ధరించడంతో వాళ్ల భక్తి భావం,ఆప్యాయత చూసి మంత్రముగ్ధురాలై ఇంటికన్నె గ్రామ స్వాములు, ఇతర స్వాములు "భిక్షా" సమయములో తన విధులు నిర్వహిస్తూ సమయానుకులం తో ప్రతిరోజు స్వాములకు వడ్డించడం చూస్తే అమోఘం, అద్భుతం ఆ భగవంతుడు సంబరపడుతున్నాడు అనేలా అనిపిస్తుందని చూసే స్వాములు, వారి కుటుంబ సభ్యులు మరియు ఇతర ప్రజలు ప్రశంసిస్తూ... కొనియాడుతున్నారు.. అయ్యప్ప స్వాములు కలిసి సరిత రెడ్డి గని సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యావత్ భారతదేశం లో సబండ కుల మతాల అతీతంగా కూర్చొని భిక్ష చేయడం (తినడం) అమోఘం, అద్భుతం ఐక్యమత్యం కు నిదర్శనం అని, మాలలో ఉన్నంత వరకే కాకుండా భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని నీతి, న్యాయం, ధర్మంగా ఉండాలని ఆ ధర్మమే కాపాడుతుందని అలా వ్యవహరించాలని సరిత రెడ్డి సూచించారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కన్నె స్వామి నార్లాపురం రాజు, గంట స్వామి కదిర హరీష్ గౌడ్, కత్తి స్వామి కోతి సాయి గౌడ్, వర్దల్లి రంజిత్ గౌడ్ స్వామి, బోళ్ళ హరీష్ స్వామి, గాలి రమేష్ స్వామి, పేరుస్వామి బిక్షపతి, గంట స్వామి తేజావత్ కుమార్ నాయక్, భూక్య వీరన్న స్వామి తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయంలో పీవీ నరసింహారావు వర్ధంతికి ఘన నివాళులు




జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఘన నివాళులు అర్పించారు. ఆర్థిక సంస్కరణలతో దేశ అభివృద్ధికి బాటలు వేసిన పీవీ నరసింహారావు దేశ చరిత్రలో తనదైన ముద్ర వేసిన మహానీయుడని నాయకులు గుర్తుచేశారు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా, గొప్ప రాజనీతిజ్ఞుడిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి స్వామి బొంతల రాజేష్, కొలిపాక సుజాత రాజమణి తిప్పారపు శ్రీనివాస్ అసిఫ్ పాషా మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రెడిటేషన్స్ కొత్త జీ.ఓను సవరించాలి టీయూడబ్ల్యూజే డిమాండ్

- రెండు కార్డుల విధానానికి స్వస్తి పలకాలి.
- 27న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు ఆందోళనకు పిలుపు




శేరిలింగంపల్లి డిసెంబర్ 23 అక్షరం ప్రతినిధి రెండు సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్స్ జారీ చేయడం కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన జీ.ఓ నెంబర్ 252 పూర్తిగా లోపభూయిష్టంగా ఉందని టీ యూ డబ్ల్యూ జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ అన్నారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో యూనియన్ కోశాధికారి పి.యోగనంద్, టెంజు ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్ లతో కలిసి ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల కనీస హక్కు, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా, జర్నలిస్టుల మధ్య విభేదాలు తెచ్చే విధంగా కొత్త జీ.ఓ ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అన్న నినాదంతో పనిచేసిన జర్నలిస్టులకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో 2014 మార్చి నెలలో జరిగిన జర్నలిస్టు జాతరకు వచ్చిన అప్పటి కాబోయే ముఖ్యమంత్రి కేసీఆర్ అందరి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చుకుందామని ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆయన సూచన మేరకు పూర్వ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 23 వేల మంది జర్నలిస్టులకు అక్రెడిటే షన్స్ కార్డ్స్ జారీ చేయడం జరిగిందని వారు అన్నారు. ప్రధానంగా డెస్క్ జర్నలిస్టులను కూడా గుర్తించి ఒకే గొడుగు కిందికి తెచ్చి అందరికీ కార్డులివ్వగా 40 ఏళ్ల నుంచి జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని ప్రగల్భాలు పలుకుతూ రెండు రాష్ట్రాల్లో ఉండే ఒక సంఘం అప్పట్లో దీనిని వ్యతిరేకించిందని, నేడు వాళ్ళ యూనియన్ కు చెందిన జాతీయ నాయకుడే మీడియా అకాడమీ చైర్మన్ ఉండటంతో ఇప్పుడు డెస్క్ జర్నలిస్టులను వేరు చేసి వాళ్ళ పంతాన్ని నెగ్గించుకున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని డెస్క్ జర్నలిస్టులు నిశితంగా గమనించాలని కోరారు. మీడియా అక్రిడిటేషన్ కార్డు, మీడియా కార్డు పేరిట రెండు కార్డులు తెచ్చి గందరగోళం సృష్టించారని, ఏ కార్డు వల్ల ఏ ప్రయోజనం జరుగుతుందో జీవోలో విశదీకరించలేదని, జర్నలిస్టులనే వాళ్లకు అందరికీ ఒకే రకమైన ప్రయోజనాలు ఉండాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు ఏళ్ళు పూర్తవుతున్న నేపథ్యంలో కొత్తగా ఇవ్వబోయే కార్డుల కోసం కొత్త నిబంధనలు పెట్టి కార్డులలో 10 వేలకు పైగా కోత పెట్టె విధంగా ప్రస్తుత నిబంధనలు తెచ్చారన్నారు. ఈ నిబంధనలతో జర్నలిస్టులు తమ హక్కుగా పొందే అక్రెడిటేషన్స్ కార్డులను కోల్పోవడం అనివార్యం అన్నారు. రిపోర్టర్స్, డెస్క్ జర్నలిస్టులకు మధ్య విబేధాలు సృష్టించే విధంగా "మీడియా కార్డును" తేవాలని యోచించడం శోచనీయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్న సమయంలో తీసుకు వచ్చిన జి.ఓ 239 ప్రకారం అప్పటి చైర్మన్ అల్లం నారాయణ కేబుల్ ఛానెల్ లకు రాష్ట్ర స్థాయిలో 12, జిల్లా స్థాయిలో నాలుగు అక్రెడిటేషన్స్ ఇవ్వగా ప్రస్తుత చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కేబుల్ ఛానల్ పై కక్ష కట్టినట్లు రాష్ట్ర స్థాయిలో ఒక్క కార్డు కూడా ఇవ్వకుండా జీవో తేవడం వెనుక మర్మం ఏమిటో అర్థం కావటం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రికి ప్రస్తుతం మీడియా అకాడమీ తో పాటు, ఆయన కొనసాగుతున్న సంఘం వారు తప్పుడు సమాచారం ఇవ్వడం వల్లే ఇలాంటి జీవో వచ్చి ఉంటుందని తాము భావిస్తున్నామని, రాష్ట్రంలోని మెజార్టీ జర్నలిస్టులు వ్యతిరేకించే ఈ జీవో ను వెంటనే పునః పరిశీలించి అర్హులైన అందరి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు అందేలా నూతన జీఓను సవరించాలని డిమాండ్ చేశారు. తెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ కుమార్, కోశాధికారి యోగానంద్ లు మాట్లాడుతూ ఇండిపెండెంట్ జర్నలిస్టుల కనీస అనుభవం 10 సంవత్సరాలనుండి 15 సంవత్సరాల పెంచడం అన్యాయం అన్నారు. 23 వేల అక్రిడేషన్ కార్డులు ఇస్తే ఇక్కడ అర్హులకు కార్డులు ఇవ్వడం లేదని ఢిల్లీకి పోయి ధర్నా చేసిన ఆ ఆంధ్రా సంఘం నాయకులు ఇప్పుడు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. పెద్ద పేపర్లకు, శాటిలైట్ ఛానల్ లకు సైతం భారీ స్థాయిలో కోత విధించారని, అనుభవంలోకి వస్తే కానీ అందరికీ అర్థం కాని విధంగా ఈ జీవో ను తీసుకువచ్చారని అన్నారు. ఐ జేయు నాయకులు భాస్కర్ మాట్లాడుతూ మీడియా అక్రిడిటేషన్ కమిటీలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులను ఎందుకు చేర్చారని ప్రశ్నించారు. ఢిల్లీలో ఒకపక్క పిసిఐ కమిటీయే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని, అసలు ప్రస్తుతం సభ్యులే లేరని అలాంటప్పుడు ఎవరిని ఈ కమిటీలో సభ్యులుగా చేరుస్తారో అర్థం కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ నవీన్ కుమార్ యారా, జిల్లా అధ్యక్షులు రాకేష్ రెడ్డి, జిల్లా కోశాధికారి బాపూరావు తదితరులు పాల్గొన్నారు.

### 27 న కలెక్టర్ కార్యాలయాల ముందు ఆందోళనలు...

ప్రభుత్వం కొత్తగా తెచ్చిన జీ.ఓ 252 ను సవరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 27 అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ కార్యాలయాల ముందు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. అప్పటిలోపు ప్రభుత్వం జీఓ ను సవరించాలని తాము కోరుకుంటున్నామని, ఒకవేళ తాత్సారం చేస్తే రాజ్యాంగం కల్పించిన హక్కుగా ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ ప్రకటించారు.

## శ్రీ చైతన్య పాఠశాల అక్రమాలపై ధ్వజం

# తక్షణమే సీజ్ చేయాలని డి ఎస్ ఎఫ్ ఐ డిమాండ్

- గూగులోతు సూర్య ప్రకాష్ డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కోశాధికారి
- కేసముద్రం మండల కేంద్రంలో శ్రీ చైతన్య పాఠశాల ఎదుట ధర్నా.



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 23/అక్షరం న్యూస్ :-కేసముద్రం నిబంధనలకు విరుద్ధంగా, కనీస అనుమతులు లేకుండా విద్యా వ్యాపారం సాగిస్తున్న చైతన్య పాఠశాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ఎస్ ఎఫ్ ఐ (డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) మండల ఇంచార్జి సందీప్ ఆధ్వర్యంలో కేసముద్రం మండల కేంద్రంలో స్కూల్ ఎదుట ధర్నా నిర్వహించారు.

### అధికారుల నిర్లక్ష్యంపై నిప్పులు పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

పాఠశాల ఎదుట జరిగిన ఈ నిరసనలో టి ఎస్ ఎఫ్ ఐ నాయకులు మాట్లాడుతూ విద్యాశాఖ అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రిపోర్ట్ ఉన్నా చర్యలు సున్నా గత డీఈవో రవీందర్ రెడ్డి,దక్షిణామూర్తి గార్ల నిర్లక్ష్యం ప్రస్తుత డీఈవో రాజేశ్వర్ నోటీసులో పాఠశాల అక్రమాలు గత ఆగస్టు నెలలోనే ఈ పాఠశాల చైతన్య పేరుతో అక్రమంగా నడుస్తోందని మండల విద్యాశాఖ అధికారి ( ఎంఈఓ), జిల్లా విద్యాశాఖ అధికారికి ( డీఈవో ) నివేదిక సమర్పించారు. అయిన కూడా నేటివరకు స్పందించకపోవడం అంటే సిగ్గుమాలిన చర్య అని తెలిపారు. కాసులకు కక్కుర్తి పడి విద్య వ్యవస్థను నాశనం చేస్తున్నారని ద్వజమెత్తారుయాజమాన్యానికి కొమ్ముకాస్తున్నారా రిపోర్ట్ ఇచ్చి నెలలు గడుస్తున్నా, ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని వారు ప్రశ్నించారు. తల్లిదండ్రుల మోసం చేస్తూ, బ్రాండ్ పేరుతో అమాయక విద్యార్థులను, వారి తల్లిదండ్రులను తప్పుదోవ పట్టి"అనుమతి లేని పాఠశాలను తక్షణమే సీజ్ చేయాలి. లేనిపక్షంలో విద్యాశాఖ కార్యాలయాలను ముట్టడిస్తాం అని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకునే కార్పొరేట్ సంస్థలను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యంపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. అక్రమంగా నిర్వహిస్తున్న భవనాన్ని వెంటనే సీజ్ చేయాలని,నివేదిక అందినప్పటికీ చర్యలు తీసుకోని అధికారులపై విచారణ జరిపించాలి అనిహెచ్చరించారు. ఈ విషయంలో ప్రభుత్వం మరియు విద్యాశాఖ స్పందించకుంటే జిల్లా వ్యాప్తంగా భారీ ఆందోళనలు చేపడతామని డి ఎస్ ఎఫ్ ఐ నాయకులు హెచ్చరించారు. ఈ నిరసనలో డి ఎస్ ఎఫ్ ఐ నాయకులు బానోత్ దేవేందర్,నవీన్, సురేష్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే కరువు పని పునర్మించాలి



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 23/అక్షరం న్యూస్ :-

కేసముద్రం మండలం అమీనాపురం గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు ఎస్కే పెద్ద మౌలాన్ అధ్యక్షా జరిగిన సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సంవత్సరం సబ్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ కన్మంత రెడ్డి భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జి రామ్ జి కరువు పనిని గ్రామీణ ప్రాంతంలో 150 రోజులు జరిపించాలని మున్సిపాలిటీ పరిధిలో విలీనమైన గ్రామాలలో కూడా కరువు పనిని పున ప్రారంభించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కరువు పనిని రాష్ట్ర ప్రభుత్వాల మీద రుద్దుతూ కరువు పనిని క్రమ క్రమంలో బందు చేసే విధంగా కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తుంది అని కరువు పనిని పునర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ కే కరీం, ఎస్కే చిన్న మూలం, ఎస్ కే మామ్, హుస్సేన్,యాకోబ్బి తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

- అదనపు కలెక్టర్ డి.వేణు
- డ్రగ్స్ నష్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలి
- మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన అదనపు కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -23 అక్షరం న్యూస్

జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యల పై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, హాస్టల్స్ (ప్రభుత్వ, ప్రైవేట్) లలో విద్యార్థుల అలవాట్లను పర్యవేక్షించాలని, విద్యా సంస్థల పరిసర ప్రాంతాలలో ఎక్కడ డ్రగ్స్, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు రాకుండా చూసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాల పై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్ ,ఎక్సైజ్ సూపరిండెంట్ మహిపాల్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సుల్తానాబాద్ పట్టణ రోడ్ల ఆధునీకరణ

- హైదరాబాద్ ను తలపించేలా రోడ్ల నిర్మాణం
- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు



సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా) ,అక్షరం న్యూస్, డిసెంబర్ 23.

సుల్తానాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి తహసీల్దార్ కార్యాలయం మీదుగా గట్టేపల్లి చౌరస్తా వరకు డబుల్ రోడ్డు నిర్మాణంతో పాటు సెంటర్ లైటింగ్ రెండు చోట్ల ఐలాండ్స్ నిర్మాణం చేపట్టి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు నిధులు వెచ్చించినట్లు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు తెలిపారు. మంగళవారం రోజు నూతనంగా నిర్మాణం చేపడుతున్న రోడ్డును స్థానిక నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ అంబేద్కర్ కూడలి, ఎంపీడీవో కార్యాలయం కూడలి లా వద్ద 50 లక్షల తో ఐలాండ్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ముందుగా తారు రోడ్డు నిర్మాణం చేపట్టి దశలవారీగా డివైడర్ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేపడుతామని అనంతరం ఐలాండ్స్ ఏర్పాటు. చేపడతామని వివరించారు. గతంలో ఎమ్మెల్యేలుగా ఉన్న గిట్ల ముకుంద రెడ్డి, బిరుదు రాజమల్లు ఈ ప్రాంతంపై అమితమైన ప్రేమను చూపి కార్యాలయాలను ఏర్పాటు చేస్తే, గత తొమ్మిది సంవత్సరాల కాలంలో తెరాస ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి వాటిని తరలించుకుపోయారని, సుల్తానాబాద్ మండలం పై సవతి తల్లి ప్రేమను చూపారని ఇక్కడ అభివృద్ధిని విమర్శించి గతంలో పాత తాలూకా గా ఉన్న ఈ ప్రాంతంలో నీ కార్యాలయాలను సైతం తరలించుకు పోవడం సిగ్గుచేటని అన్నారు. రానున్న రోజుల్లో సుల్తానాబాద్ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా పాత జెండా చౌరస్తా నుండి సి.సి రోడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని,పట్టణం లోని మిగిలిన రోడ్ల నిర్మాణం కూడ పూర్తి చేస్తామని అన్నారు.తాము సంవత్సరం కాలంలో ఈ రోడ్లన్నీ పూర్తి చేస్తే సుల్తానాబాద్ 90% అభివృద్ధి పూర్తవుతుందని వివరించారు. 14 నుండి 15 కోట్ల రూపాయలతో పెద్ద వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టి పైపులైను పనులు చేస్తున్నామని త్వరలోనే త్రాగునీటి సమస్యను సైతం పూర్తిగా తొలగించేందుకు కృషి చేస్తామని తెలిపారు. హైదరాబాద్ రోడ్లను తలపించే విధంగా సుల్తానాబాద్ మండల కేంద్రంలో రోడ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని అభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తే లేదని, నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణం చేపట్టి సుల్తానాబాద్ ను అతి సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని అన్నారు. రోడ్డు వెడల్పు కార్యక్రమంలో ఇండ్లు కోల్పోయి సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, శ్రీగిరి శ్రీనివాస్, గాజుల రాజమల్లు, సాయిరి మహేందర్, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, బిరుదు కృష్ణ, పన్నాల రాములు, అమిరిశెట్టి రాజలింగం, తిరుపతి, వస్తే ఏం గణేష్, మహమ్మద్ రఫీక్, దున్నపోతుల రాజయ్య, గాదాసు రవీందర్, పీకే ప్రభాకర్, ఫరూక్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

### నేడు రామగుండంలో ఎన్సిపి తెలంగాణ

# జనరల్ బాడీ సమావేశం .. హాజరవుతున్న జాతీయ నేతలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం ఈ నెల24 నా బుధవారం రామగుండంలోని ఎన్టిపిసి ఆర్ఆర్ గార్డెన్ లో నిర్వహిస్తున్నామని ఎన్సీపీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ తెలిపారు. ఈ సమావేశానికి జాతీయ రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి నేషనల్ లిస్ట్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు




నాయకులు హాజరవుతున్నారని వివరించారు.ఈ సందర్భంగా హాజరవుతున్న నాయకులకు రామగుండం బ పవర్ హౌస్ గడ్డం నుంచి ఘనంగా స్వాగతం పలికి బైక్ ర్యాలీతో ఊరేగింపు నిర్వహిస్తామని అన్నారు. గోదావరిఖని నుంచి తిరిగి ఎన్టిపిసి కాజిపల్లి లోని ఆర్ఆర్ గార్డెన్ వరకు ఈ ర్యాలీ కొనసాగుతుందని చెప్పారు. అనంతరం ఆర్ఆర్ గార్డెన్స్‌లో తెలంగాణ జనరల్ బాడీ సమావేశం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగాఎన్సీపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ %ఔ% ఎంపీ ప్రఫుల్ పటేల్,ఎన్సీపీ నేషనల్ యూత్ వింగ్ ప్రెసిడెంట్ %ఔ% ఎంపీ ఏ.పి. గౌతమ్,జాతీయ ప్రధాన కార్యదర్శి %ఔ% నేషనల్ యూత్ చీఫ్ బ్రిజ్ మోహన్ శ్రీవాస్తవ,నేషనల్ వర్కింగ్ కమిటీ మెంబర్ %ఔ% తెలంగాణ స్టేట్ ఇన్‌చార్జ్ కుబేర్ సింగ్,ఎన్సీపీ ఓబీసీ అధ్యక్షుడు ఉమాశంకర్,ఎన్సీపీ ఓబీసీ జనరల్ సెక్రటరీ అనిల్ వర్మ,ఎన్సీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ జాదవ్ హాజరు అవుతున్నారని శ్రీధర్ యాదవ్ తెలిపారు. ఈ



సమావేశం ఊరేగింపును విజయవంతం చేయాలని ఎన్సీపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## కోమల్ల పీహెచ్ సి ల్యాబ్ టెక్నిషియన్‌గా ఉదయ్ కుమార్ నియామకం



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)డిసెంబరు 23: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన వైద్య నియామక భర్తీ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 13వ ర్యాంకు, జిల్లాలో మొదటి ర్యాంకు సాధించిన మండలంలోని కోమల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత ఎనిమిది సం వత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో ల్యాబ్ టెక్నిషియన్ గా పని చేస్తున్న ఉదయ్ కుమార్ అదే పీహెచ్ సి రెగ్యులర్ ల్యాబ్ టెక్నిషియన్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ ను పిహెచ్ సి సిబ్బంది మంగళవారం అభినందించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ ఇంజమామ్ అలీ. డాక్టర్ పావన, సిహెచ్ ఓ సీనారాణి, ఎన్. సత్య, సూపర్వైజర్లు భాగ్యలక్ష్మి, సరిత, సుజాత, మొహిన్, బాలు, శ్రీనివాస్, మణి తదితరులు పాల్గొన్నారు.

## జానపద కళాకారుడు జీడికంటి శ్రీనివాస్ కు రాష్ట్ర ప్రభుత్వ అవార్డు




జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) డిసెంబర్ 23 :

మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన జానపద కళాకారుడు జీడికంటి శ్రీనివాస్ కు రాష్ట్ర ప్రభుత్వం అవార్డును ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మంగళవారం హన్మకొండలో స్టేషన్ ఘనాపూర్ ఘనాపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యను మర్యాదపూర్వకంగా శ్రీనివాస్ గ్రామస్తులతో కలిశారు, రాష్ట్ర ప్రభుత్వ అవార్డు అందుకున్న జానపద కళాకారుడు జీడి కంటి శ్రీనివాసులు మాజీ ఎమ్మెల్యే రాజయ్య శాలువాతో ఘనంగా సన్మానించి అభినం దనలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వెల్ది గ్రామ ఉపసర్పంచ్ ఎడ్ల బాలరాజ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పెద్ద గొని యాదగిరి గౌడ్, మాజీ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నూనె ముందల యాకస్వామి గౌడ్, గ్రామ వార్డు సభ్యులు జీడి కంటి నాగరాజు పెద్దగోని రాజు,సింగపురం రవి తదితరులు పాల్గొన్నారు.

# వైరా 1వార్డులో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 23 వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ 1వ వార్డు లోని కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మోరు శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలు ఇట్టి సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి వార్డు ప్రజలకి సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర మాజీ మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్,వైరా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, టిపిసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు,వైరా టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దార్న రాజశేఖర్, టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి నాగి,ఆత్మ కమిటీ డైరెక్టర్ జాలాది రామకృష్ణ వీరితో పాటు వైరా మున్సిపాలిటీ 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుడిగి వెంకన్న, ఉపాధ్యక్షులు దురిశెట్టి నరసింహరావు, 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు దుగ్గిరాల జాకోబు,రాయపూడి శ్రీను, దుగ్గిరాల బాలస్వామి, గాజుల మహేష్, రాయపూడి రాజు,పుల్లూరి మహేష్, దుగ్గిరాల మహేశ్,మొకర అశోక్,మద్దెల సిలవ రాజు,దాసరి వినోద్, బర్రె పుల్లయ్య, తిరుపతిరావు,రాయపూడి సాగర్,కడారి రాకేష్, బూరుగు బాలయేసు,బీక్యా,సాయి, రాయపూడి విష్ణు,రాయపూడి వంశీ, కడారి కరుణా సాగర్, రాయపూడి రవిచంద్ర,వీరితో పాటు వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచంతో పోటీ పడేలా సింగరేణి సంస్థనుతీర్చిదిద్దుతున్నాం ..







**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లులి%శ్రీ...**

**గ్రీన్ ఎనర్జీ రంగం వైపు సింగరేణి విస్తరణకు చర్యలు...**

**ఎర్త్ మినరల్స్, క్రిటికల్ మినరల్స్ మైనింగ్ వైపు దృష్టి సారించా**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్/సత్తుపల్లి డిసెంబర్ 23 ఖమ్మం (అక్షరం న్యూస్)

ప్రపంచంతో పోటీ పడేలా సింగరేణి సంస్థను తీర్చిదిద్దుతున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర డిపూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి కాలరీస్ కంపెనీ నూతన జి.ఎం. కార్యాలయ భవనాన్ని సింగరేణి సంస్థ సి.ఎం.డి. కృష్ణ భాస్కర్, ఎన్.పి.డి.సి.ఎల్ సీఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ 137వ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కార్మికుల మధ్య జరుపుకోవడం తనకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ నూతన జీఎం కార్యాలయం విశాలంగా నిర్మించుకొని నేడు ప్రారంభించామని అన్నారు. సింగరేణి సంస్థ నేడు 45 వేల శాశ్వత ఉద్యోగులు, 40 వేల కాంట్రాక్టు ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించిందని అన్నారు. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గు సరఫరా చేస్తూ ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు సింగరేణి సంస్థ కృషి చేస్తున్నదని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఉన్న విద్యుత్ కేంద్రాలు బొగ్గు వాడుకోవడం కాకుండా ఇతర రాష్ట్రాలకు కూడా మనం సరఫరా చేస్తున్నామని, విద్యుత్ ఉత్పత్తికే కాకుండా వ్యాపార అవసరాలకు కూడా మనం బొగ్గును సరఫరా చేస్తున్నామని అన్నారు. బొగ్గు ఉత్పత్తి కంపెనీలు గతంలో ప్రభుత్వ పరంగానే ఉండేవని, కాలక్రమేణ వచ్చిన మార్పులతో ప్రైవేట్ సంస్థలకు కూడా కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. బొగ్గు మైన్స్ ఆక్షన్ లో ప్రైవేటు సంస్థలు కూడా పాల్గొంటున్నాయని, విదేశాల నుంచి కూడా బొగ్గు దిగుమతి చేసుకునే అవకాశం ఉన్నందున పెరిగిన పోటీలో సింగరేణి కాలరీస్ కూడా తట్టుకొని నిలబడాలని అన్నారు. నాణ్యమైన బొగ్గును మార్కెట్ ధరకు సరఫరా చేయాలని, పోటీని తట్టుకునేలా సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి నాణ్యత పెంచుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు.సింగరేణి సంస్థకు మైనింగ్ లో ఉన్న ప్రావీణ్యం మరెవరికి ఉండదని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా బొగ్గు తవ్వకాల్లకే పరిమితం కాకుండా సింగరేణి సంస్థ మరిన్ని రంగాలలో రాణించాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు.లిగ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పెంచాలని ప్రభుత్వం పాలసీలు రూపొందిస్తున్నాయని అన్నారు. ప్రపంచీకరణలో వస్తున్న మార్పులను సింగరేణి కాలరీస్ సంస్థ అలవర్చుకోవాలని, రేర్ ఎర్త్ మినరల్స్, క్రిటికల్ మినరల్స్ మైనింగ్ వైపు దృష్టి సారించాలని అన్నారు.లిగ్లోబల్ స్థాయికి ఎదిగాలని, ప్రపంచ వ్యాప్తంగా సింగరేణి జెండా ఎగరాలని డిప్యూటీ సీఎం అన్నారు. సింగరేణి విస్తరణ ప్రపంచ వ్యాప్తంగా జరిగేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. సింగరేణి సంస్థను లాభాల బాటలో నడిపించాల్సిన బాధ్యత మనందరి పై ఉందని అన్నారు. సింగరేణి పరిధిలో ఉన్న బొగ్గు బ్లాకులపై కేంద్ర ప్రభుత్వం ఆక్షన్ విధిస్తే బయట ఎవరి చేతిలోకి పోకుండా కట్టుదిట్టమైన ప్రణాళిక అమలు చేస్తున్నామని అన్నారు.

గ్రీన్ ఎనర్జీ రంగంలో కూడా సింగరేణి అడుగు పెట్టిందని, ప్రయోగాత్మకంగా ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో పంపుడ్ స్టోరేజ్ ప్లాంట్ కూడా నిర్మిస్తామని, రాజస్థాన్ ప్రభుత్వంతో 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు సింగరేణి ఎంఓయూ కుదుర్చుకోవడం జరిగిందని అన్నారు.

స్థానిక ఎమ్మెల్యే తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలను పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలకు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంం







## ధన మూర్తి ప్రధమ వర్ధంతి పురస్కరించుకొని అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమం



ఖమ్మం / స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 23 (అక్షరం న్యూస్)నేలకొండపల్లి వంట మాస్టరు చట్టు ధన మూర్తి ప్రధమ వర్ధంతి పురస్కరించుకొని ఖమ్మం

గాయత్రి మానసిక దివ్యాంగుల కేంద్రంలో పిల్లలకు భార్యచట్టు పుష్పావతి కూతుళ్లు రేగళ్ల కుమారి రజిని అన్నపూర్ణ అల్లుళ్ళు ధనమూర్తి సైదులు వీరబాబు అనాధ పిల్లలకు అన్నదానం ఏర్పాటు చేయనున్నది దానిలో పనిచేసే ట్రస్ట్ చైర్మన్ మరియు యాజమాన్యం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎల్లారెడ్డి జీవదాన్ హైస్కూల్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ముఖ్యఅతిథిగా హాజరైన ఎల్లారెడ్డి తహసీ ల్దార్ : ప్రేమ్ కుమార్





కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/ డిసెంబర్ 23/ అక్షరంన్యూస్:

ఎల్లారెడ్డి పట్టణంలోని జీవ దాన్ హైస్కూల్ లో మంగళవారం క్రిస్మస్ వే డుకలను ఘనంగా నిర్వహించారు లోక ర క్షకుడు ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరిం చుకొని ప్రపంచవ్యాప్తంగా గురువారం క్రిస్మ స్ వేడుకలను క్రైస్తవ సోదరులు అత్యంత బ,ౕ క్తి_ ౖశ ౕ ద్ధ ల తో జరుపుకోనున్నారు విద్యార్థు లకు పాఠశాలలో క్రిస్మస్ సెలవుల నేపథ్యం లో ముందస్తుగానే క్రిస్మస్ వేడుకలను జరు పుకున్నారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎల్లారెడ్డి త హసిల్దార్ ప్రేమ్ కుమార్ పాఠశాల ప్రిన్సి ప ల్ ఫాదర్ బాబు వైస్ ప్రిన్సిపల్ జ్యోబిష్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తె లిపారు అనంతరం విద్యార్థులకు క్రీస్తు సం దేశాన్ని వినిపించారు వేడుకల్లో భాగంగా వి ద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు చిన్నారి విద్యార్థుల నృత్యాలు ప్రేక్షకులకు ఆకట్టుకు న్నాయిఈ కార్యక్రమంలోపరిసర ప్రాంతాల ప్రజలతోపాటు విద్యార్థులతల్లిదండ్రులు అ ధిక సంఖ్యలో హాజరైకార్యక్రమాన్ని విజయ వంతం చేశారు

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- వ్యక్తిగత గోప్యత చాలా అవసరం ..
- సైబర్ క్రైమ్ ఏసిపి సిహెచ్.ఆర్.వి ఫణీందర్




ఖమ్మం, డిసెంబర్ 23 :

దేశంలో సైబర్ క్రైమ్‌లు రోజు రోజుకూ విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలంతా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉందని సైబర్ క్రైమ్ ఏసిపి సిహెచ్.ఆర్.వి ఫణీందర్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన

మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని సైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటర్నెట్, కంప్యూటర్లు, మొబైల్ ఫోన్ల ద్వారానే ఎక్కువగా సైబర్

నేరాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆన్‌లైన్ లావాదేవీలు, సోషల్ మీడియా వినియోగం పెరిగిన నేపథ్యంలో నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతులతో ప్రజలను మోసగిస్తున్నారని అన్నారు. ఆన్లైన్లో కష్టపడకుండా డబ్బులు రావాలి, తక్కువ టైంలో ధనవంతులం కావాలి అని ఆశపడేవారు సైబర్ క్రైమ్ కు గురవుతారన్నారు. శ్రమలేని డబ్బు సంపాదన ప్రాడేనన్నారు. ఆన్లైన్లో అప్లికేషన్ ఫిల్ చేయడం, తెలియని మ్యాట్రిమోనీకి ఫోటోలుతో సహా పూర్తి వివరాలు ఇవ్వడం ద్వారా కూడా సైబర్ క్రైమ్ జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. గతంలో ఆధార్ కార్డుతో తీసుకున్న నీ సిమ్ కార్డు పై వేరేవాళ్లు వాడి నేరం చేశారని ఆకేసు మీ మీద పడిందని భయపెట్టి ఒంటరిగా మాట్లాడాలని, డబ్బులు ఇస్తే క్రైమ్ జరగకుండా చూస్తానని చేసేవి సైబర్ క్రైమ్ లే అన్నారు. ఇలా చదువుకున్న వారు, ఉద్యోగులు, వ్యాపారులు కూడా సైబర్ మోసాలకు గురవుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. ఫేక్ లింకులు, ఫిషింగ్ మెసేజ్‌లు, లాటరీలు, ఉద్యోగాలు, బహుమతుల పేరిట ఆశ చూపిస్తూ నేరగాళ్లు వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలను దొంగిలిస్తున్నారని ఏసిపి వివరించారు. అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని, తెలియని యాప్లను డౌన్‌లోడ్ చేయకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ముఖ్యంగా ఓటిపి, పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ అకౌంట్ వివరాలు ఎవరికీ చెప్పకూడదని, తాము బ్యాంక్, పోలీస్ ల ప్రభుత్వ అధికారులమని చెప్పి ఫోన్ చేసే వ్యక్తులను నమ్మవద్దని హెచ్చరించారు. వ్యక్తిగత గోప్యతను కాపాడుకోవడమే సైబర్ నేరాల నుంచి రక్షణ పొందడానికి ప్రధాన ఆయుధమని తెలిపారు. సైబర్ నేరానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, అలాగే సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా కూడా ఫిర్యాదు చేసే అవకాశం ఉందని వివరించారు. ఫిర్యాదు చేయడంలో ఆలస్యం జరిగితే డబ్బు లేదా డేటాను తిరిగి పొందడం కష్టమవుతుందని చెప్పారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు పోలీస్ శాఖ తరఫున పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మీడియా కూడా ఈ విషయంలో కీలక పాత్ర పోషించాలని ఏసిపి కోరారు. సైబర్ నేరాలపై సరైన సమాచారాన్ని ప్రజలకు చేరవేయడం ద్వారా అనేక మోసాలను నివారించవచ్చని అన్నారు. రాష్ట్రంలో ప్రతి పోలీస్ స్టేషన్ లో సైబర్ వ్యక్తులను ఏర్పాటు చేశామని, 7 లక్షల లోపు సైబర్ క్రైమ్ అయితే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని, ఏడు లక్షలు దాటి సైబర్ క్రైమ్ జరిగితే సైబర్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఫేక్ కాల్స్ వస్తే భయపడకుండా, అనవసర కాల్స్ కి స్పందించకుండా ఒక్క నిమిషం ఆగి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నామా పురుషోత్తం అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యు జె (ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రాం నారాయణ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపా రావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావ్, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి మహేందర్, ప్రెస్ క్లబ్ కోశాధికారి కళ్యాణ్, సీనియర్ నాయకులు తాళ్లూరి మురళి, ఏలూరి వేణు, పి.సత్యనారాయణ పాల్గొన్నారు.

## చిరకాల మిత్రుని కలిసిన డిప్యూటీ సీఎం



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 23/ తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం కొత్త మిట్టపల్లి లోని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

చిరకాల మిత్రుడు చిత్తలూరి రమేష్ ఇంటి వద్దను తేనేటి విందును స్వీకరించారు.. అనంతరం కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గంగాదేవి పాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు చిత్తలూరి రమేష్ చిత్తూరి నరసింహారావు మొటమర్రి రమేష్ , గూడూరు సతీష్ రెడ్డి గుప్తా, అన్వర్ బేగ్,మైసూర్ కోటేశ్వరరావు, వేమిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ

**పథకం మహాత్మా గాంధీ పేరును కొనసాగించాలి..**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 23 /వైరా (అక్షరం న్యూస్)మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ (పనికి ఆహార పథకం) పథకానికి మహాత్మా గాంధీ పేరుని తొలగించాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఈ చర్యను నిరసిస్తూ భారతదేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ పేరును కొనసాగించాలని వైరా మండల ఆర్యవైశ్య సంఘం, పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో%ౌ%వైరా తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు దారా వెంకటకృష్ణ రావు,ఖమ్మం జిల్లా ఆర్య వైశ్య మహాసభ మొదటి ఉపాధ్యక్షులు నూకల శ్రీనివారావు (వాసు),వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు డా. పెరుమాళ్ళ కృష్ణ మూర్తి,కొణతాలపల్లి వెంకట సుబ్బారావు,నూకల ప్రసాద రావు,సముద్రాల మురళీకృష్ణ,యంద్రపూడి శివ శంకర్,మిట్టపల్లి వినోద్ కుమార్,తెల్లాకుల సందీప్,వజినేపల్లి చక్రవర్తి,వజినేపల్లి రవి కుమార్,గజ్జల భాస్కర్,బోనగిరి సతీష్,కటకం శివ కృష్ణ,జెల్లా అవినాష్,ఖాజా కృష్ణ మూర్తితదితరులు పాల్గొన్నారు.

# నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు డిప్యూటీ సి.ఎం.భట్టి విక్రమార్కమల్లు




## 13 వేల 500 కోట్లతో 96 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/తల్లాడ /డిసెంబర్ 23 (అక్షరం న్యూస్)

రైతులకు, ప్రజలకు పారిశ్రామికవేత్తలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర సీఎం,

ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు మంగళవారం తల్లాడ మండలం పినపాక, అన్నారుగూడెం, కల్లూరు మండలం లింగాల గ్రామాల్లో 10 కోట్ల 53 లక్షల రూపాయల అంచనాతో చేపట్టిన మూడు 33/11 కె.వి. సబ్ స్టేషన్ ల నిర్మాణ పనులకు ఎన్.పి.డి.సి.ఎల్. సీఎండీ వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్ లతో కలిసి పినపాక గ్రామంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా సబ్ స్టేషన్ లను నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే అందించిన ప్రతిపాదన మేరకు తల్లాడ మండలం పినపాక, అన్నారు గూడెం, కల్లూరు మండలం లింగాల మూడు గ్రామాల్లో సబ్ స్టేషన్ లు మంజూరు చేసుకుని వాటి నిర్మాణ పనులకు భూమి పూజ చేసుకున్నామని తెలిపారు.

తల్లాడ, కల్లూరు మండలంలో ఉన్న రైతులకు, రైతు కూలీలకు, సామాన్యులకు ఎవరికైనా విద్యుత్ చాలా కీలకమని అన్నారు. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా ఉంటే మంచి పంటలు పండుతాయని, సబ్ స్టేషన్ నిర్మాణం ద్వారా మెరుగైన విద్యుత్ సరఫరా అందుతుందని అన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుందని , సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో 55 వేల 588 కుటుంబాలకు గృహ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, ప్రభుత్వం ఇప్పటివరకు పేదలు, రైతుల తరపున 123 కోట్ల రూపాయలను విద్యుత్ సంస్థకు చెల్లించడం జరిగిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరుతున్నాయని, దీని ఫలితంగా ఇటీవల నిర్వహించిన పంచాయతీ ఎన్నికలలో అత్యధిక స్థానాల్లో తాము గెలుపొందామని డిప్యూటీ సీఎం తెలిపారు. గతంలో ప్రతిపక్షం తరపున తాను ప్రజా సమస్యలపై అసెంబ్లీ వేదికగా అప్పటి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగిందని, ఒక రోజు కూడా సభకు గైర్హాజరు కాలేదని, ప్రస్తుత ప్రధాన ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రాకుండా తన కర్తవ్యాన్ని నెరవేర్చడంలో నిర్లక్ష్యంగా ఉన్నారని డిప్యూటీ సీఎం విమర్శించారు.



గత ప్రభుత్వం పాటించిన విధానాల వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిస్థాయిలో ధ్వంసమైనప్పటికీ ప్రజా ప్రభుత్వం మహిళా సంఘాలకు 26 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశామని అన్నారు. 96 లక్షల కుటుంబాలకు 13 వేల 500 కోట్లు ఖర్చు చేస్తూ నాణ్యమైన సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్నామని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను గత పాలకులు మోసం చేస్తే, మన ప్రజా ప్రభుత్వం 22 వేల 500 కోట్లు ఖర్చు చేస్తూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 ఇండ్ల చొప్పున మొత్తం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. పేద ప్రజలు ఆత్మ గౌరవంతో ఉండేలా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ప్రతి సంవత్సరం రైతుల పక్షాన 12 వేల 500 కోట్ల రూపాయలు రైతుల తరపున విద్యుత్ శాఖకు చెల్లిస్తూ 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నా మని, నిరుపేదలకు రేషన్ కార్డులు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నదని, దీనిని గమనించిన ప్రతిపక్ష నాయకులు అసత్య ప్రచారాలు చేస్తూ విషం కక్కుతున్నారని, దీని పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద ప్రజలకు గృహ అవసరాల కోసం 200 యూనిట్లు, రైతులకు వ్యవసాయ పనుల నిమిత్తం 24 గంటలు, ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నామని అన్నారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ దృష్ట్యా సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు రావద్దని 33/11 కేవీ సబ్ స్టేషన్ లను నిర్మిస్తున్నామని అన్నారు.వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, విద్యుత్ శాఖ ఎస్ఇ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకొబ్, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు , వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్,పినపాక సర్పంచ్ లు గుర్రం శ్రీను, కటిక కిరణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాపా అప్పయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్, వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దివెల కృష్ణయ్య,




# అగ్నివీర్ కు ఎంపికైన లింగంపేట మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థి

- హర్షం వ్యక్తం చేసిన అధ్యాపక బృందం



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ డిసెంబర్ 23/ అక్షరంన్యూస్: అగ్నివీర్ కు లింగంపేట మై నారిటీ గురుకుల కళాశాలలో 2023బి 20 25 విద్య సంవత్సరానికి చెందిన విద్యార్థి బి శ్రీకర్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ఏ మధుసూదన్ రావు మంగళవారం ఒక ప్రక టనలో తెలిపారు కళాశాలలో ఇంటర్మీడి యట్ చదువుతూనే ఆయన పోటీ పరీక్ష లకు సన్నద్ధం అయ్యాడని భారత అగ్ని వీ ర్ నోటిఫికేషన్ రాకతో కళాశాల వ్యాయా మ అధ్యాపకుడు పి సాయిలు తోపాటు క ళాశాల అధ్యాపక బృందం ప్రోత్సహించడం తో ఆయన అగ్ని వీర్ ఉద్యోగానికి ఎంపికై నందున హర్షాన్ని వ్యక్తం చేశారు ఈ నేప థ్యంలో ఆయనకు కళాశాలలో ఘనంగా స త్కరించారు ఈ సందర్భంగాకళాశాల ప్రిన్సి పల్ ఏ మధుసూదన్ రావు మాట్లాడుతూ తోటి విద్యార్థులు ఆయనకు ఆదర్శంగా తీ సుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగా లని సూచించారు ఈ కార్యక్రమంలో కళా శాల ప్రిన్సిపల్ ఏ మధుసూదన్ రావు తో పాటు అధ్యాపక అధ్యాపకేతర బృందం క ళాశాలకు చెందిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచులే కీలకం

## వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 23 /తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలంలోని ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచులకు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ శు భాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా కాపా సుధాకర్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం లో అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన. అభ్యర్థులు గెలుపోందారన్నారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు భాధ్యతాయుతంగా పనిచేసి గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని అన్నారు. మన సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ గారు అభివృద్ధి విషయంలో మనందరికీ తోడుంటారని రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఒక ప్రకటనలో తెలియజేశారు.

# రైతులు దేశానికి వెన్నుముక

- రైతుల లేని దేశాన్ని ఊహించలేం.
- అభివృద్ధిలో రైతుల పాత్ర ఎనలేనిది.
- అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి.



సుల్తానాబాద్ ( పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 23, అక్షరం న్యూస్.

రైతులు దేశానికి వెన్నుముక లాంటివారని, రైతుల పాత్ర చాలా విశిష్టమైనదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రత్యక్ష బోధన పద్ధతుల ద్వారా అంశాలలో పట్టు సాధిస్తారని, తద్వారా విషయాల పట్ల పూర్తి అవగాహన వస్తుందని తెలిపారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో విద్యార్థులకు ప్రత్యక్ష బోధన విధానం చాలా విజయవంతంగా అమలుపరచడం జరుగుతుందని తెలిపారు. రైతుల కృషిని ప్రశంసించడానికి క్షేత్ర పర్యటనకు విద్యార్థులను పంపించామని వివరించారు. సుల్తానాబాద్ మండలంలో పొలం వద్ద నాట్లు వేస్తున్న మహిళలు , రైతు దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ రైతుల కష్టం అపారమైనదనీ, కష్టపడి పండించిన పంటలను మనం అనుభవిస్తున్నామని, పంట వెనుక రైతు కష్టం చెప్పలేనిదనీ,రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందనీ , దేశం ఆకలి తీరుస్తున్న రైతులందరికీ జాతీయ రైతు దినోత్సవ శు భాకాంక్షలు తెలుపుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, రైతులు,విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడల్లో మెరిసిన శ్రీ చైతన్య విద్యార్థులు





ఖమ్మం స్థానిక పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక విద్య విభాగం ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ క్రీడా పోటీలలో శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు.ఈ పోటీల్లోవాలీబాల్లో ద్వితీయ స్థానం, కబడ్డీలో తృతీయ స్థానం,

400 మీటర్ల పరుగులో ద్వితీయ స్థానం,లాంగ్ జంప్‌లో తృతీయ స్థానం సాధించి కళాశాలకే గర్వకారణమయ్యారు.ఈ సందర్భంగా కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. సాయి గీతిక విజేతల వివరాలను వెల్లడిస్తూ, విద్యార్థుల అంకితభావం, క్రమశిక్షణ వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులు త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో జిల్లా తరపున పాల్గొననున్నారని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె లక్ష్మీనారాయణ మాట్లాడుతూ శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపేలా సమగ్ర శిక్షణ సదుపాయాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు నిరంతరం క్రీడా శిక్షణ అందిస్తూ, వారిని మానసికంగా, శారీరకంగా మరింత బలంగా తీర్చిదిద్దుతున్నాం అని ఈ శిక్షణ వారికి విజయాలు సాధించడం లో ఎంతో దోహదపడుతోంది అని తెలిపారు.విజేత విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులు హరీష్, నవ్య లను

ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, డీన్ డాక్టర్ వి సుదర్శన్, టి పి ఓ డాక్టర్ రాజేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, డిప్లమా ఇన్చార్జి కృష్ణ ప్రసాద్, డాక్టర్ జ్యోతి డాక్టర్ చార్యులు సురేష్ అభినందనలు తెలిపారు.

# నూతన సర్పంచులకు ఘన సన్మానం



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 23 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం పాత పినపాక గ్రామంలో గుర్రం శ్రీను నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాపా అప్పయ్య ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో పంచాయతీ ఎలక్షన్లో గెలుపొందిన పాత పినపాక మల్లారం సర్పంచ్గ లు గుర్రం శ్రీను, కటికి కిరణ్ కుమార్ కి కాపా అప్పయ్య చేతుల మీదుగా శాలువా కప్పి సత్కరించి ఇరువురికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్, ఏరువ గోపాలరావు, మువ్వ రోశయ్య, లక్ష్మీనారాయణ, కాపా రామారావు, కుప్పల నరసింహారావు, కాపా మహేష్, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ పేరు మార్పు పట్ల

- ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో
- అదనపు కలెక్టర్ కు వినతి పత్రం..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 23 (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి సీతా చంద్రరావు , ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గుమ్మడవల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరు మార్పును నిరసిస్తూ గాంధీచౌక్ లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరిపి అనంతరం అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కి మెమోరాండం ఇవ్వడం జరిగింది . వారు దానిని పరిశీలించి ప్రభుత్వానికి పంపిస్తానని చెప్పారు అని అన్నారు . ఈ సందర్భంగా అధ్యక్షులు సీతా చంద్ర రావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ కి జరిగిన ఈ అవమానాన్ని సహించేది లేదని యావత్ ప్రపంచం దీనిని ఖండిస్తుందని ఈ నిరసన కార్యక్రమాన్ని ఆపేది లేదని పేరు మార్పు జరిగేంతవరకు విశ్రమించేది లేదని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురివెళ్ల ప్రవీణ్ కుమార్ , ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి , ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ విద్యానిధి చైర్మన్ డాక్టర్

డి పి సి రావు , ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పాల్వాయి వెంకటేశ్వరరావు , పాల్వాయి సీతయ్య , పసుమర్తి రాంబాబు , కొప్పరపు బలరాం , జిల్లా ఆర్యవైశ్య నాయకులు కొదుమూరు జగన్నాథం , రాయపూడి రవికుమార్ , మాశెట్టి వరప్రసాద్ , రాయపూడి జయరాం , ఊటూరి లక్ష్మీనరసింహారావు , రాయపూడి బలరామ్మూర్తి , గుంటుపల్లి వెంకటేశ్వరరావు , ఎడమ కంటి రామారావు , బుర్లే పుల్లారావు , ఎర్రం రామకృష్ణ , అవోప కృష్ణమూర్తి , చారుగుండ్ల రవికుమార్ , నాగుబండి సందీప్ , కురువెల్ల గోపాల కృష్ణమూర్తి , తేలుకుంట్ల ఓంకార్ , కందిబండ బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు .



# ఏఐసీసీ కార్యదర్శి కె విశ్వనాథన్ ని కలిసిన టపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 23 వైరా (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల సహా ఇంచార్జ్ ఏఐసీసీ కార్యదర్శి కె విశ్వనాథన్ ని ఖమ్మంలో రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి క్యాంప్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, కట్ల నాగరాజు వారు పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# ఉపాధి హామీ చట్టం రద్దును వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన



జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్ )

డిసెంబరు 23: మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సర్వీస్ రోడ్డుపై సిపిఎం నాయకులు మం గళవారం పార్టీ జెండాలను చేతబూని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గర్ అండ్ అజీవిక మిషన్-2,025 పథకాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం వ హేందర్, పొదల నాగరాజు, కడారి ఐలయ్య, నామాల యాదగిరి, ఇంజె వెంకటస్వామి, వంగ ఎల్లేష్, గోపగొని వెంకటేశ్వర్లు, మేకల యాదగిరి, సంపత్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కనగర్తి గ్రామంలో జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య ఆకస్మిక తనిఖీ

**గ్రామపంచాయతీ రికార్డులు పరిశీలన పారిశుద్ధ్యం, ప్రజారోగ్యం, మొక్కల పెంపకంపై ప్రత్యేక ఆదేశాలు**



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 23 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం కనగర్తి గ్రామాన్ని జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలోని రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. పన్నుల వసూలు, అభివృద్ధి పనులు, ఉపాధి హామీ పథకం, పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉండాలని సూచించారు.గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి సారించిన డీపీఓ, డ్రైనేజీలు శుభ్రంగా ఉంచడం, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడం ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడాలని ఆదేశించారు. దోమల నివారణ చర్యలు క్రమం తప్పకుండా చేపట్టాలని, గ్రామంలో అంటువ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.అలాగే గ్రామంలో మొక్కల పెంపకంపై మరింత శ్రద్ధ చూపాలని సూచించిన ఆయన, నాటిన మొక్కలు సంరక్షణతో పెరిగేలా చర్యలు తీసుకోవాలని, పచ్చదనం పెంపొందించడంలో గ్రామపంచాయతీ కీలక పాత్ర పోషించాలని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయాలని, గ్రామాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన కూరగాయల మార్కెట్ కు పడుతున్న అడుగులు

- ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనుల సమీక్షా సమావేశం..
- పెద్దపల్లి పట్టణానికి మరోక సంక్షేమం..
- పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 23 అక్షరం న్యూస్బీ

పెద్దపల్లి పట్టణ ప్రజల చీరకాల కోరిక అయిన జెండా చౌరస్తా వద్ద నూతన కూరగాయల మార్కెట్ సంబందించిన పనుల గురించి సంబంధిత అధికారులతో పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..

పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద దాదాపు రూ.5 కోట్లతో నూతనంగా కూరగాయల మరియు మాంసాహార మార్కెట్ కు సంబందించి ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చిన సందర్భంగా మార్కెట్ డి.పి.ఆర్ లు మరియు నమూనా పరిశీలించి నేల రోజుల లోపు పనులు మొదలుపెట్టి పట్టణ ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మెనూర్ సర్పంచ్ అశోక్ పటేల్ ను సన్మానం చేసిన ఖరాగ్ పటేల్



మద్నూర్ /డిసెంబర్ 23 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండలం మెనూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అశోక్ పటేల్ ను ఖరాగ్ మీట్టు పటేల్ కుటుంబ సభ్యులు సన్మానం చేశారు. మంగళవారం రోజున మీట్టు పటేల్ ఆదేశాలు అనుసారంగా ఖరాగ్ గ్రామానికి వెళ్లిన మెనూర్ సర్పంచ్ అశోక్ పటేల్ కు మీట్టు పటేల్ తో పాటు ఖరాగ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధవరావ్ పటేల్ శాలువా, పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపి సన్మానం చేశారు.

# జాతీయ రైతు దినోత్సవం



ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 24(అక్షరం న్యూస్)

ఓదెల మండలం హరిపురం గ్రామంలో జాతీయ రైతు దినోత్సవ వేడుకలను పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఘనంగా నిర్వహించారు నాట్లు వేస్తున్న మహిళలకు రైతన్నలకు స్వీట్స్ తినిపించి సంబరాలు చేశారుఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో రైతులకు లక్షల రుణ మాఫీ, సన్నాలకు బోనస్,రైతు నేస్తం, రైతు భరోసా వంటి పథకాలతో రైతన్నల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పాలన సాగుతోంది అని కొనియాడారు దేశానికి అన్నం పెట్టేది రైతన్న అని తమ శ్రమతో గ్రామీణాభివృద్ధితో పాటు దేశ ఆహార భద్రత సాధనకు రైతులు విశేషంగా కృషి చేస్తున్నారు అని అన్నారుపెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంటు విజయ రమణ రావు నాయకత్వంలో రైతులు పండించిన పంట గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తున్నారని అన్నారువరి నాట్లు వద్ద రైతలతో కలసి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారుఈ కార్యక్రమంలో కందుల అశోక్ , బండి ప్రభకర్ , బండి ఐలయ్య , రాహుల్ , మల్లయ్య మరియు మహిళలు పాల్గొన్నారు...

# ఇందిరమ్మ చిరాలు పంపిణి చేసిన సర్పంచ్ ఉష సంతోష్ మేస్త్రి



మద్నూర్ /డిసెంబర్ 23 (అక్షరం న్యూస్ - కామారెడ్డి (

మద్నూర్ మేజర్ గ్రామ సర్పంచ్ ఉష సంతోష్ మేస్త్రి మహిళ గ్రూప్ సభ్యులకు ఇందిరమ్మ చిరాలు పంపిణి చేశారు. మంగళవారం రోజున మహిళ గ్రూప్ ఐకేపీ కార్యాలయం లో గ్రూప్ సభ్యులు సర్పంచ్ ఉష, ఉప సర్పంచ్ రమేష్ వాటనల్ వార్ రమేష్ కు శాలువా తో సన్మానం చేయడం జరిగింది. సర్పంచ్ ఉష మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం హయాంలో మహిళలకు నాణ్యమైన చిరాలు పంపిణి చేస్తున్నారని తెలిపారు. మహిళల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు . జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు రావు సహకారం తో మద్నూర్ మేజర్ గ్రామ అభివృద్ధికి పాటుపడటం జరుగుతుందని తెలిపారు. అలాగే ఇందిరమ్మ నూతన గృహం కొరకు మొగ్గ వేయడం జరిగింది. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా కార్యాచరణ చేపట్టడం జరుగుతుందని సర్పంచ్ ఉష సంతోష్ మేస్త్రి, ఉప సర్పంచ్ వాటనల్ వార్ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ వాటనల్ వార్ రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐకేపీ సిబ్బంది సీసీ సంగీత, వి. ఓ. ఏ. నాగలక్ష్మి, శ్రీకాంత్, కృష్ణ, స్వరూప, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత గడువులోగా ధాన్యం కొనుగోళ్లు

- ఏపీ వ్యాప్తంగా ఒకే తరహా బ్యాంక్ గ్యారెంటీలు
- అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశాలు

అమరావతి,డిసెంబర్23 వివిధ జిల్లాల్లో నిర్దేశిత గడువులోగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రస్థాయి బ్యాంకర్లతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచనలు ఇచ్చారు. ఏపీ వ్యాప్తంగా ఒకే తరహా బ్యాంక్ గ్యారెంటీలు ఇచ్చేలా చూడాలని దిశానిర్దేశర చేశారు. ధాన్యం కొనుగోళ్లతో సహా వివిధ పంట ఉత్పత్తుల మార్కెటింగ్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అధికారులతో చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు సీఎం చంద్రబాబు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు విధానం మేరకు తక్షణమే చర్యలు ఉండాలని నిర్దేశిరచారు.

# నట్టల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ అశోక్ పటేల్



మద్నూర్ / డిసెంబర్ 23 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో పశు వైద్యుల సహకారం తో నట్టల నివారణ కార్యక్రమాన్ని సర్పంచ్ అశోక్ పటేల్ టీకాలు వేసి ప్రారంభించడం జరిగింది. మంగళవారం రోజున గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు వేశారు. సర్పంచ్ అశోక్ పటేల్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందులు వేసి పశువులను ఆరోగ్యంగా ఉంచుకోవాలని కోరారు. నట్టల నివారణ కార్యక్రమం ఈ నెల తేది 23 నుండి 31 వరకు మేకలకు, గొర్రెలకు నట్టల నివారణ మందులు వేయించాలని కోరారు. మేకలు, గొర్రెలు ఉన్నా వారు కచ్చితంగా నట్టల నివారణ మందులు వేసి ఆరోగ్యంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ అశోక్ పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సురేష్ జూబ్రే, పశు వైద్య బృందం సభ్యులు వేటనరి అసిస్టెంట్ ఫెరోజ్ ఖాన్, సభ్యుడు హన్మంత్, గోపాల మిత్ర సభ్యుడు జంషెడ్ వార్ నాగనాథ్, పల్లెవార్ యాదరావు , కాశిరాం, పశువు దారులు పాల్గొన్నారు.

# రైతులు పంట ఉత్పాదక శక్తిని పెంచుకోవాలి





## స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )డిసెంబరు 23: అత్యాధునిక సాంకేతిక పద్దతులతో వ్యవసాయం చేసి రైతులు పంట ఉత్పాదక శక్తిని పెంచుకొని అధిక దిగుబడులు సాదించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని నిడిగొండ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో కేంద్రీయ పత్తి పరిశోధన సంస్థ ప్రాజెక్టులో భాగంగా జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం 'కిసాన్ మేళా', రైతు-శాస్త్రవేత్త చర్చా గోష్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తులతో పాటు అత్యాధునిక వ్యవసాయ రంగానికి సం బంధించిన పరికరాల ప్రదర్శన స్టాళ్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రారంబించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కలెక్టర్ మట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు నూతన సాంకేతిక పద్దతులతో వ్యవసాయం చేయాలని, అధిక సాంద్రత పద్దతిలో పత్తి సాగు చేస్తే అధిక దిగుబడి వస్తుం దని, ఎప్పుడు ఒకే పంట కాకుండా పంట మార్పిడి చేస్తూ కొత్త పంటలను సాగు చేయాలని, వ్యవసాయంను లాభసాటిగా మార్చుకోవడానికి అవసరమైన సరికొత్త మార్గాలను రైతులు ఎంచుకోవాలని, వ్యవసాయ శాస్త్రవేత్తలు అందించే సలహాలు, సూచనలను అనుసరించాలని సూచించారు. సంప్రదాయ సాగుతో పాటు శాస్త్రవేత్తలు సూచిస్తున్న ఆధునిక సాంకేతికతను రైతులు అందిపుచ్చుకుని అధిక దిగుబడులు సాధించడానికి కృషి చేయాలని అన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మ వీరస్వామి, వ్యవసాయ విస్తరణ సంచాలకులు డాక్టర్ ఎం.యాకాద్రి. వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త జి. వీరన్న. శ్రీలత, డాక్టర్ పి.రాజయ్య, యాదాద్రి జిల్లా వ్యవసాయాధికారి పి.వి.రమణారెడ్డి, ఉద్యానవన శాఖ అధికారులు ఎం. మాధవి, శ్రీధర్, పాలకుర్తి వ్యవసాయ సహాయ సంచాలకులు పరుశరాం. స్టేషనఘన్పూర్ ఏడిఎ వసంత సుగుణ, వెంకటేశ్వర్లు, లింగయ్య, రమ్య, మాధవరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు. గంగిడి నర్సింహా రెడ్డి, వేణు, రూప, భానుచందర్, రాజేష్, ఉప సర్పంచ్ గంగిడి లక్ష్మారెడ్డి, తహసీల్దార్ ఫణికిశోర్ తదితరులు పాల్గొన్నారు.




# పేదరిక నిర్మూలనపై దొంగ లెక్కలు !



న్యూఢిల్లీ,డిసెంబర్23 అక్షరం న్యూస్

భారతదేశంలో పేదరిక నిర్మూలన అన్నది కేవలం కాగితాలకే పరిమితం అవుతోంది. పేదలు ఉంటేనే రాజకీయ నాయకుల మనుగడ సాధ్యం అవుతుంది. పేల పేరుతో దుబారా చేయడం సులువవుతుంది. అనేక పథకాలను ప్రకటిచడం, డబ్బులను దుబారా చేయడం, ఓట్లను దండుకోవడం అన్న ప్రక్రియ నిరంతరంగా సాగాలి. అందుకే పేదల పేరుతో నిత్యం ఏదో ఓ కార్యక్రమం సాగుతూనే ఉంటుంది. ఇటీవల ఉపాధి హామీ పథకం పేరు మారింది. దీంతో అన్నిపార్టీలు గగ్గోలు పెడుతున్నాయి. మహాత్మాగాంధీ పేరు తొలగిండంపై ఆందోళనలకు దిగాయి. లెఫ్ట్ పార్టీలు కూడా ఇందులో పాలుపంచుకోవడం దారుణం. పేరులో ఏముందున్న జ్ఞానం లేకుండా గగ్గోలు పెడుతున్నారు. ఉపాధిహామీతో అసలు కూలీలకు కరువు వచ్చింది. ప్రభుత్వ ధనం వృధా అవుతోంది. వ్యవసాయ పనులు జరగడం లేదన్నది ప్రధాన ఆరోపణ. అయితే ఈ పథకం కింద గ్రామస్థాయిలో నిర్మాణాత్మక పనులేవీ ఇప్పటి వరకు జరగలేదు. కేవలం మట్టి ఎత్తిపోయడం తప్ప. దీనికోసం వేలకోట్లు తగలేశారు. ఇకపోతే కోట్లాదిమందిని పేదరికం నుంచి బయటపడేశామని, కోట్ల మందికి ఇళ్లు కట్టించామని కేంద్రం చెబుతోంది. ఇంత జరిగితే పేదరికం లేకుండా పోవాలి. అలాంటప్పుడు ఉచిత బియ్యం, ఉచిత ఇల్లు, ఉచిత కరెంట్, ఉచిత గ్యాస్ వంటి పథకాలు అసవరం లేదు. ఓ వపు పేదరిక నిర్మాలన జరిగిందని చెబుతూనే..మరోవైపు పేదల పేరుతో పథకాల దందా సాగుతోంది. ఇది పాలకుల ద్వంద్వ విధానాలకు నిదర్శనం. పేదలు ఉంటేనే ఓట్లు రాలుతాయని వారికి తెలుసు. భారత్‌లో పేదలు జనాభాలో 5.25 శాతం మాత్రమే ఉన్నారంటూ ప్రపంచబ్యాంక్ ప్రకటించింది. తలసరి రోజు ఖర్చు రూ.62గా నిర్ధారించి అంతకన్నా తక్కువ ఆదాయం వస్తున్నవారు 5.25 శాతం మాత్రమే ఉన్నారని ప్రకటించింది. ఇక నీతి ఆయోగ్ 2022-23 నాటికి దేశంలో 5 శాతం మాత్రమే నిరుపేదలు ఉన్నట్టు ప్రకటించింది. గ్రామాల్లో రూ.57, పట్టణాల్లో రూ.69 చొప్పున రోజుకు తలసరి ఆదాయం గనుక వస్తే వారంతా నిరుపేదలు కానట్టే లెక్కించింది. పేదరిక స్థాయి నిర్ధారించేటప్పుడు ఆ సొమ్ముతో రోజువారీ ఆహారపు అవసరాలతోబాటు వైద్యానికి, దుస్తులు వగైరాలకు, రవాణాకు, అద్దెకు కూడా చెల్లించగలిగేలా ఉండాలి. ఇప్పుడు నిర్ణయించిన స్థాయిలో బతకాలంటే వాళు ళ ఇల్లూ వాకిలీ లేని బిచ్చగాళ్ళుగా మాత్రమే మిగులుతారు. ఈ లెక్కన చూస్తే మరో ఏడాది నాటికి ఇండియాలో నిరుపేదలు అనేవారే లేరంటూ ప్రభుత్వం ప్రకటించవచ్చు. పెరుగుతున్న విద్య, వైద్యపు ఖర్చులతో కోట్లాదిమంది అదనంగా పేదరికంలోకి అనునిత్యమూ దిగజారిపోతూ వుంటే, కనీస పౌష్టికాహార లోపం వారిని జీవచ్ఛవాలుగా చేస్తూ వుంటే, మరోపక్క ప్రపంచబ్యాంక్ తన తప్పుడు లెక్కలతో నిరుపేదలు తగ్గిపోయారంటూ ప్రకటిస్తూ వారిని అవహేళన చేస్తూనే వుంది. ఎందుకంటే ఇంత తక్కువ స్థాయిలో బతకలేక ఆ నిరుపేదలంతా అప్పటికి చచ్చివూరుకుంటారు.

కనీస పౌష్టికాహార స్థాయిని బట్టి పేదరికపు స్థాయిని గనుక నిర్ణయిస్తే అది ప్రభుత్వం నిర్ణయించినదానికి మూడు రెట్లయినా ఉంటుంది. ఆ స్థాయికి దిగువన ఇప్పుడు 65 శాతం ప్రజలు పడిపోయారు. నజానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో ధరల దాడి వల్ల ఉన్నవారు కూడా పేదలుగా మారే ప్రరమాదం ఏర్పడింది. దీనిపై ప్రభుత్వాలు దృష్టి పెట్టడం లేదు. ప్రపంచ బ్యాంక్ లెక్కలు ఎందుకు పనికిరానివిగా గుర్తించాలి. పేదరిక నిర్మూలన అంటే కూడు,గూడు, గుడ్డ ఉంటేనే చాలదు. బతకడానికి పని ఉండాలి. పనిచేసుకుంటే కుటుంబాన్ని పోషించుకోగలగాలి. ఇవేవీ లెక్కల్లోకి తీసుకోవడం లేదు. ఇలాంటి పరిస్థితులను కల్పించేందుకు ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు కూడా లేవు. పేదరికం నుంచి బైట పడడానికి నిర్దిష్టమైన చర్యలను తీసుకోవడం మొదలుపెట్టాలి. దుర్భర దారిద్య్రంలో బతుకుతున్నవారిని గుర్తించి వారికి తగు విధంగా పునరావాసానికి సహాయం అందించడంలో ముందుకు సాగాలి. కుటుంబాలను గుర్తించేందుకు గ్రామాల వారీగా లెక్కలు తీయాలిచ ప్రపంచబ్యాంక్ మాత్రం ఇటువంటిదేమీ చేయడం లేదు. నిరుపేదరికపు స్థాయిని అమెరికన్ డాలర్లలో రోజుకు 3 డాలర్లుగా నిర్ధారించింది. ఆ ప్రకారం చూస్తే ఇప్పుడు డాలరు-రూపాయి మారకపు విలువ ప్రకారం పేదరికపు స్థాయి రూ.270గా ఉండాలి. కాని వాస్తవ మారకపు రేటు ప్రకారం కాకుండా అందులో 0.28 శాతం రేటు ప్రకారం మాత్రమే లెక్కిస్తోంది! ఇక్కడి అధికారిక పేదరిక స్థాయికి దగ్గరగా ఉండేట్టు వాస్తవ మారకపు రేటును సవరిస్తోంది! ఇలా వివిధ దేశాల్లో అధికారిక లెక్కల్లో పేదరికపు స్థాయిని హీనమైన స్థాయికి దిగజార్చు తున్నారు. ఆ స్థాయిలో ప్రాణాలను నిలబెట్టుకోవడమే అసాధ్యం అన్న వాస్తవాన్ని తెలిసి కూడా లెక్కల కోసం ఇలా చేస్తున్నారని అనుకోవాల్సిందే. చాలా దశాబ్దాలుగా ప్రభుత్వాలు పేదరికపు స్థాయిని లెక్కించే విధానాన్ని అసమగ్రంగా చేపడుతున్నాయి. ఇది ప్రపంచబ్యాంక్ ఆదేశాల మేరకే జరుగుతోందన్నది స్పష్టం. మొట్టమొదట లెక్కించిన కనీస పేదరిక స్థాయి మాత్రమే సరైన పద్ధతిలో సాగింది. తరవాత ధరల సూచీ ఆధారంగా సవరిస్తూ వచ్చారు. అలా సవరించిన తర్వాత ఆ సొమ్ముతో పౌరుడు లేదా ఓ కుటుంబం కనీస పౌష్టికాహారం పొందగలుగుతున్నారా లేదా అన్నది మాత్రం ఎక్కడా పరిశీలించిన పాపాన పోలేదు. పేరికాన్ని లెక్కించే విషయంలో దేశంలో చదువుకున్న వారికీ ఈ ప్రభుత్వం, ప్రపంబ్యాంక్ అనుసరిస్తున్న పద్ధతి ఎంత అర్ధరహితమో తెలియదు గనుకనే ప్రభుత్వపు ఆటలు సాగుతున్నాయి.ఇలా ప్రతీసారీ అధికారిక లెక్కలు పేదరిక స్థాయిని అంతకంతకూ తగ్గిస్తూనే వస్తున్నాయి. అది కాస్తా ఇప్పుడు అసందర్భమైన, అర్థం లేని స్థాయికి చేరింది. ప్రభుత్వం నిర్ణయించిన పేదరిక స్థాయి కనీసం ప్రాణాలనైనా నిలబెట్టుకోడానికి కూడా పనికిరాదు. అందుచేత మా దేశంలో నిరుపేదలే లేరు అని చెప్పుకోవడం దౌర్భాగంయం తప్ప మరోటి కాదు. నిజానికి కాలానుగుణంగా కనీస అవసరాలు మారుతూ వుంటాయి. ఆ మార్పును పరిగణనలోకి తీసుకోవాలి. కాని అలా తీసుకోకపోయినప్పటికీ, పాత స్థాయిలోనే అవసరాలు కొనసాగుతున్నాయని అనుకున్నప్పటికీ, వాటిలో వచ్చిన మార్పులనైనా పరిగణనలోకి తీసుకోవాలి. 50 సంవత్సరాల క్రితం విద్య, వైద్యం ప్రభుత్వ వ్యవస్థ ద్వారా అందుతూవుండేవి. అప్పుడు వాటి కోసం చేయవలసిన ఖర్చు నామ మాత్రంగా ఉండేది. ఇప్పుడు ఆ సేవలు ప్రైవేటుపరం అయ్యాయి. వాటి ధరలు శరవేగంగా పెరిగిపోతూ వున్నాయి. ఇటు వైద్యానికి, చదువుకు, అటు ఆహారానికి ఖర్చు సర్దుబాటు చేయడం చాలా కుటుంబాలకు అసాధ్యం అయిపోతోంది. దీని వలన ఎక్కువమంది పేదల పౌష్టికాహార స్థాయి పడిపోతోంది. అంతేగాక, ఇంతవరకూ పేదలుగా పరిగణించబడనివారు కూడా ఇప్పుడు పేదరిక స్థాయికి దిగువకు జారిపోతున్నారు. జాతీయ శాంపిల్ సర్వే గణాంకాల ప్రకారం ఇండియాలో గ్రామాల్లోను, పట్టణాల్లోను తలసరి పౌష్టికాహార లభ్యత చాలా వేగంగా పడిపోయింది. ఇది గమనించకుండా పేదరికం నుంచి విముక్తి పొందారని, పేదరికం తగ్గిందని లెక్కలు వేసుకోవడం ఆత్మహత్యా సదృశ్యం కాగలదు.

## గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల వన్ డే కిసాన్ కార్యక్రమం



పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 23 అక్షరం న్యూస్

జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులచే వన్ డే కిసాన్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా, రైతులు మట్టిలోంచి పంటను ఎలా తీస్తారో విద్యార్థులకు అనుభవపూర్వకంగా తెలియజేయడానికి కనగర్తి గ్రామంలోని ఒక రైతుకు చెందిన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు అక్కడ విద్యార్థులు వరి నాట్లు ఎలా వేస్తారో ప్రత్యక్షంగా తెలుసుకున్నారు అక్కడ ఉన్న రైతులను ప్రశ్నిస్తూ వ్యవసాయ పనులు ఏ విధంగా సాగుతాయి నాట్లు వేసే సరైన సమయం ఏమిటి నారు వేసినప్పటి నుండి పంట చేతికి వచ్చేవరకు ఉన్న వివిధ దశలు ఆ దశల్లో ఎదురయ్యే కష్టాలు వంటి అనేక విషయాలను వివరంగా తెలుసుకున్నారు అక్కడి రైతులను శాల్వాలతో సత్కరించి వారిచే కేక్ కట్ చేయించారు అనంతరం జై జవాన్ జై కిసాన్ భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు వ్యవసాయ క్షేత్రంలో నాట్లు వేసిన తర్వాత విద్యార్థులు అక్కడే కూర్చొని భోజనం చేశారు విద్యార్థులు రైతులు పడుతున్న కష్టాలను తమ మాటల్లో వ్యక్తపరుస్తూ రైతులను గౌరవించాల్సిన అవసరాన్ని తెలియజేశారు ఈకార్యక్రమాన్ని గాయత్రి విద్యానికేతన్ స్కూల్ కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ ఏర్పాటు చేయగా, కరస్పాండెంట్లు రజనీ దేవి, కుమారస్వామి, అలాగే అలేఖ్య, ఆకుల అజయ్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## బిజెపి అభ్యర్థులు గెలిచిన సందర్భంగా సన్మానం



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 23/అక్షరం న్యూస్ :-మహబూబాబాద్ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో బిజెపి పార్టీ తరపున బానోతు రజిత,బాలు చంద్రుతండా గ్రామపంచాయతీ ఏడో వార్డ్ లో పోటీ చేసి విజయం సాధించి ప్రమాణ స్వీకారం చేసిన సందర్బంగా వీరిని సన్మానించిన కేసముద్రం మండల బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పునుతుల రమేష్, ప్రధాన కార్యదర్శి బోగొజు నగేశ్వరచారి, కంచు సురేందర్, రమేష్,మంగ వెంకన్న,యువ మొర్చ అధ్యక్షులు సింగంశెట్టి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహాన్ని రోడ్డుపై వేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నం



మహబూబాబాద్/కేసముద్రం/ డిసెంబర్ 23/అక్షరం న్యూస్:-

ఓ వ్యక్తిని పొలం మడిలో హత్య చేసి,మృతదేహాన్ని రోడ్డుపై వేసి రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు చిత్రీకరిం చేందుకు ప్రయత్నించిన సంఘటన మహబూ బాబాద్ జిల్లా,కేసముద్రం మండలంలోని బోడమంచ్య తండా లో చోటుచేసుకుంది.మృతుడు భూక్య వీరన్న (45) తల్లి రంగమ్మ చేసిన ఫిర్యాదు లోని వివరాల మేరకు, ఎస్ఐ క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. వీరన్న బీరవాడ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని మొక్కజొన్న పంట సాగు చేస్తున్నాడు. సోమవారం రాత్రి సుమారు 7:30 గంటలకు అదే తండాకు చెందిన రాములు అనే వ్యక్తి ఇంటి వద్ద నుండి తమ ఇంటికి వచ్చి స్నానం చేసి సుమారు రాత్రి 8.00 గంటల సమయంలో ఫోన్ మాట్లాడుకుంటూ బయటకు వెళ్లి వస్తానని మృతుడు తన తల్లి రంగమ్మ, భార్య విజయకు చెప్పి తన ద్విచక్ర వాహనంపై వెళ్ళాడు.రాత్రి ఎంత సేపటికి వీరన్న ఇంటికి రాకపోవడంతో మృతుని తల్లి,భార్య ఆందోళన చెంది ఇద్దరు కలిసి వీరన్న కోసం వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. తానే ఇంటికి వస్తాడని అనుకొని ఇద్దరు ఇంటికి వెళ్లారు. మంగళవారం తెల్లవారు జామున సుమారు 5.30 గంటల సమయంలో అదే తండాకు చెందిన సీతారాం అనే వ్యక్తి మృతుని ఇంటికి వచ్చి వీరన్న బేరువాడ వెళ్లే దారిలో రోడ్డు పక్కన పడి చనిపోయి ఉన్నాడని చెప్పాడు. వెంటనే మృతుని తల్లి, భార్య సంఘటన స్థలానికి చేరుకొని చూడగా వీరన్న మృతి చెంది ఉన్నాడని, అతనిపై ద్విచక్ర వాహనం పడవేసి ఉన్నదని, మృతుని వెనుక భాగం, తలపై బలమైన పదునైన ఆయుధంతో కొట్టిన గాయాలు ఉండి వాటి నుండి రక్తం కారి ఉన్నాడని, వీరన్నను ఎవరో కొట్టి చంపి రోడ్డు పక్కన పడవేసినట్లు తెలిపారు. కాగా విషయం తెలుసుకున్న ఎస్ఐ క్రాంతి కిరణ్ ,సెకండ్ ఎస్ఐ నరేష్ సంఘటన స్థలాన్ని సందర్శించి,మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించడం తోపాటు మృతుని తల్లి రంగమ్మ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అయ్యప్ప స్వామి భక్తులకు భిక్ష ఏర్పాటు



పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 23 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయ సన్నిధిలో మంగళవారం అయ్యప్ప స్వామి భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు.

అయ్యప్ప స్వామి భక్తుడైన కారుకూరి సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాల ధరించిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ భిక్ష కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా కారుకూరి సుధాకర్ మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి కృపతో భక్తులకు సేవ చేయడం తనకు అపారమైన సంతృప్తిని కలిగిస్తోందని తెలిపారు. భక్తులందరూ స్వామి ఆశీస్సులతో ఆరోగ్యంగా, సుఖశాంతులతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అయ్యప్ప స్వామి భక్తులు, ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ పాలక వర్గాన్ని సన్మానించిన ప్రభుత్వ పాఠశాలలు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-23(అక్షరం న్యూస్)

నూతనంగా నిర్వహించిన రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా బదనకల్ గ్రామ పంచాయతీకి సర్పంచ్‌గా చిగురు నరేష్ ఉపసర్పంచ్ ఎనగందుల సుమన్ ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా . మంగళవారం గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సర్పంచ్, ఉపసర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులను శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజ్‌కుమార్ గ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పావ-నశ్రీ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధితో పాటు పాఠశాలలను కూడా అన్ని రంగాలలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సర్పంచ్ కు తెలియజేశారు. దీనికి స్పందించిన సర్పంచ్ పాఠశాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని సానుకూలంగా హామీ ఇచ్చారని తెలిపారునూతనంగా బాధ్యతలు తీసుకున్న సర్పంచ్, వార్డ్ సభ్యులు గ్రామాన్ని అన్ని రంగలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని స్థానిక సర్పంచ్ చిగురు నరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ మొదటి మెగా కన్వెన్షన్ పోస్టర్ ఆవిష్కరణ



పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 23 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణంలో గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ తొలి మెగా కన్వెన్షన్‌కు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ పెద్దపల్లి చాప్టర్ అధ్యక్షుడు వేల్పురి సంపత్ రావు, సెక్రటరీ డాక్టర్ వి. అశోక్ కుమార్ మాట్లాడుతూ, డిసెంబర్ 27, 28 తేదీల్లో హైదరాబాద్ గండిపేటలోని అక్షయ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ మెగా కన్వెన్షన్‌ను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కన్వెన్షన్‌లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల చాప్టర్లు ఆవిష్కరించబడతాయని, అలాగే ఇతర దేశాల నుంచి పలువురు ప్రముఖులు పాల్గొంటారని పేర్కొన్నారు. గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ కన్వెన్షన్ దోహదపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ పెద్దపల్లి చాప్టర్‌కు చెందిన సభ్యులందరూ పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ పెద్దపల్లి చాప్టర్ అధ్యక్షుడు వేల్పురి సంపత్ రావు, సెక్రటరీ డాక్టర్ వి. అశోక్ కుమార్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ కంకటి శ్రీనివాస్ అతిఫ్‌తో పాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్.జీ-3 ఏ.పి.ఏ. లో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 23 అక్షరం న్యూస్:

సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సంస్థ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల ఆధ్వర్యంలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు హాజరైనారు. వేడుకల్లో భాగంగా జి.యం.కార్యాలయంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు సింగరేణి పతాకావిష్కరణ చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ

సింగరేణి సంస్థ తెలంగాణలోనే ముఖ్య భూమిక పోషిస్తుందని, ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మందికి జీవనోపాధి కల్పిస్తుందని అన్నారు. అంతేకాకుండా పరిసర ప్రాంతాల ప్రజల కోసం అనేక సామాజిక సేవా, పర్యావరణ హిత కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత కోసం వివిధ విభాగాల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ అవసరాల నిమిత్తం బొగ్గును వెలికి తీసి సరఫరా చేయడంతో పాటు, థర్మల్, సోలార్ విద్యుత్ కూడా ఉత్పత్తి చేయడం జరుగుతుందన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, సింగరేణి సంస్థ వివిధ రకాల వ్యాపార విస్తరణ లో ముందుకు సాగుతోందని తెలిపారు. అందరికి సింగరేణి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి ఏరియాలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన అధికారులను, ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. అంతేకాకుండా వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, జానపద, సినిమా గీతాలపై నృత్యాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. తదుపరి సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏరియాలో మహిళలకు నిర్వహించిన వివిధ ఆటల పోటీల, వెల్ బేబీ షో పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో ప్రాతినిధ్య సంఘం ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు, ఎస్వోటుజిఎంలు యం.రామ్మోహన్, బి.సత్యనారాయణ, ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ అధికారులు ప్రవీణ్ వి ఫాంటింగ్, జే.రాజశేఖర్, విభాగాధిపతులు రాజేంద్ర కుమార్, సుదర్శనం, బి.వి. సత్య నారాయణ, మురళి కృష్ణ, రాజారెడ్డి, జనార్ధనరెడ్డి, రాజేశ్వరి, వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు, సేవా సభ్యులు పాల్గొన్నారు.




# గెలిచినా ఓడినా ప్రజల గొంతుకగా పనిచేస్తాం

- ప్రజా సమస్యల పరిష్కారానికై ఉద్యమిద్దాం
- ఆదర్శవంతమైన పాలన అందిద్దాం

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

అంతర్గాం మండలంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో గ్రామ సర్పంచిగా గెలుపొందిన కామ్రేడ్ జూపాక మమత, పెద్దంపేట గ్రామంలో వార్డు సభ్యులుగా గెలుపొందిన మాలెం తిరుపతి, ఆరుముల్ల సృజన్ కుమార్ ను పార్టీ ఆధ్వర్యంలో శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ జూపాక శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ అంతర్గా మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న మాట్లాడుతూలి ఎన్నికల్లో గెలిచిన ఓడిన ప్రజా సమస్యలపై గొంతును వినిపిస్తూనే ఉంటాం. ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు కొనసాగిస్తూనే ఉంటాం. ఎన్నికల్లో ఓడినంత మాత్రాన కృంగిపోము. గెలిచినంత మాత్రాన విరవేగిపోము. అంతర్గాం మండలంలో పార్టీ గెలిచిన చోట ఆదర్శవంతమైన పాలనను ప్రజలకు అందిస్తాం. ఆదర్శ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దుతాం. విప్లవ శ్రేణులంతా



ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన పార్టీ నేతలు పార్టీ విస్తరణకు, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మండలంలో బలమైన శక్తిగా మాస్ లైన్ ఎదిగే విధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు పార్టీ శ్రేణులంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. లిఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జూపాక శ్రీనివాస్, గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, తోకల రమేష్, గుమ్మడి వెంకన్న, గొల్లపల్లి చంద్రయ్య ఈసంపల్లి రాజేందర్, ఆడేపు శంకర్, కోడిపుంజుల లక్ష్మి, పుల్లూరి నాగభూషణం, ఎగ్లాస్పూర్ గ్రామ సర్పంచ్ జూపాక మమత, వార్డు మెంబర్లు మాలెం తిరుపతి, ఆరుముళ్ళ సృజన్ కుమార్, తీగుట్ల నవీన్, దేవేందర్, తుళ్ల గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ డి పార్టీలో మహిళల బారి చేరికలు





- పార్టీలోకి ఆహ్వానించిన పార్టీ రాష్ట ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి స్వరూప ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ ఏరియాకు చెందిన మహిళలు మహిళా నాయకురాలు, సుమారు 50 మంది మహిళలు టిఆర్ఎస్ డి పార్టీ లో చేరారు. కార్పొరేషన్ పార్టీ అధ్యక్షులు నీలం బిక్షపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం శంకర్ గౌడ్,నర్సింగ్ మాట్లాడుతూ..రామగుండం నియోజకవర్గానికి చెందిన పలువురు మహిళలు తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ లోకి రావడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ నాయకత్వంలో త్వరలో రానున్న కార్పొరేషన్ ఎన్నికలలో రామగుండం కార్పొరేషన్ 60 డివిజన్లలో పోటీ చేసే మహిళలకు పార్టీ పరంగా పెద్దపీట వేస్తామని తెలిపారు. అలాగే నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ పక్షాన పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదాసి లక్ష్మి ,ముత్తునూరి రాజమ్మ ,పల్లె మంజుల, సమ్మెట రాణి, దుబ్బాక వనజ,కోట ఉమాదేవి,పారిపెల్లి లక్ష్మి, దేవసాని స్రవంతి ,ముత్తునూరి భారతమ్మ ,కోట స్వరూప, గంధం రాధమ్మ , లతోపాటు పార్టీ నాయకులు బాలసాని కొమురయ్య, ఆవునూరి కుమార్ ,బాలసాని సరోజన తదితరులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పార్టీ నాయకులు పాల్గొన్నారు

### తెలంగాణ మీడియా అక్రిడేషన్ కొత్త రూల్స్

# 2025తో చిన్న పత్రికల జర్నలిస్టులకు తీవ్ర నష్టం

- కార్పొరేట్ వత్తాసు పలికే
- జీవో 252 ను వెంటనే సవరించాలి
- తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్
- అన్ని జర్నలిస్టు సంఘాలు ఐక్యమత్యంతో ఖండించాలి

పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 23 అక్షరం న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం జారీచేసినతెలంగాణ మీడియా అక్రెడిటేషన్ కొత్త రూల్స్-2025' తో రాష్ట్రంలోని మీడియం చిన్న పత్రికల లో పనిచేసే జర్నలిస్టులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వం సోమవారం జారీ చేసిన జీవో 252 తప్పుల తడకగా, జర్నలిస్టులకు అన్యాయం జరిగేటట్టు ఉదని, ఈ జీవోను పూర్తిగా మరోసారి సమీక్షించి సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జీవో కేవలం కొద్ది మంది జర్నలిస్టులకే మేలు చే సి



వెంజారిటీ జర్నలిస్టులకు కీడు చేసేదిగా ఉందని, పూర్తిగా పని చేసే జర్నలిస్టులకు వ్యతిరేకంగా ఉంద ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఇవ్వడానికి సోమవారం ప్రభుత్వం ఆగమేఘాల మీద తీసుకువచ్చిన ఈ జీవో చిన్న పత్రికలను చిదిమేస్తూ మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్టు చేసిందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం జారీ చేసిన జీవో 239 కంటే ఈ జీవో అధ్వాన్నంగా ఉందని అన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గత రెండు సంవత్సరాలుగా కమిటీల పేరుతో కాలయాపన చేసి చివరికి చిన్న పత్రికల నోట్లో మట్టి కొట్టే విధంగా రూల్స్ తయారు చేశారని దుయ్యబట్టారు. ఇకనైనా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే చొరవ తీసుకొని ఈ జీవోను రద్దు చేయాలని, లేదంటే సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జర్నలిస్టుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని తెలిపారు. ఈ జీవోను వెంటనే సవరించాలని, అందుకోసం రాష్ట్రంలోని అన్ని జర్నలిస్టు సంఘాలు తీవ్రంగా ఖండించాలని ఐక్యమత్యంతో పోరాటం చేయాలని బందెల రాజశేఖర్ ప్రధాన జర్నలిస్టు సంఘాల నాయకులను కోరారు.

## సెక్రడ్ హార్ట్ హైస్కూల్ క్రిస్మస్ వేడుకలు.. హాజరైన మనాలి ఠాకూర్






ప్ర తి

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని పట్టణంలోని సెక్రడ్ హార్ట్ హైస్కూల్లో మంగళవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి మనాలి ఠాకూర్ హాజరయ్యారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఘన స్వాగతం తో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం ఆమె క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభు యేసు క్రీస్తు బోధించిన ప్రేమ, క్షమ, సేవ వంటి మహత్తర విలువలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొంటూ, వాటిని ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని సూచించారు. విద్యార్థులు మంచి విద్యతో పాటు నైతిక విలువలను అలవర్చుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.అదేవిధంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు కోసం అందిస్తున్న విద్యా సేవలను ఆమె ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు






## గోదావరిఖనిలో క్రైస్తవ కుటుంబాలకు

# ముందస్తు క్రిస్మస్ విందు... ఒక్కొక్క చర్చికి 30000

- అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం పాటుపడుతుంది...
- రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: గోదావరిఖని పట్టణంలోని మార్కండేయ కాలనీ ఆర్కే గార్డెన్ లో మంగళవారం ముందస్తు క్రిస్మస్ విందు కార్యక్రమం నిర్వహించారు. గోదావరిఖని పట్టణంలోని చర్చిల నుంచి అనేకమంది క్రైస్తవ మతస్తులు మత పెద్దలు ఈ విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పాల్గొని పట్టణంలోని క్రైస్తవ కుటుంబ సభ్యులకు క్రిస్మస్ పర్వదినం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం రామగుండంలో అన్ని హంగులతో క్రిస్టియన్ భవన్ నిర్మాణపు పనులను త్వరలో ప్రారంభిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే రామగుండం నియోజకవర్గంలో ఉన్న సుమారు 28 గుర్తింపు ఉన్న ప్రార్థనా మందిరాలకు(చర్చి లకు) సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ కానుకగా ఒక్కో ప్రార్థనా మందిరానికి 30 వేల ఆర్థిక సహాయం అందిస్తోందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతి, సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. మైనారిటీ సమాజాభివృద్ధికి ఎల్లప్పుడు తమ పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. అంతే కాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందిస్తామన్నారు. రెండేళ్లలో ఊహించని రీతిలో నియోజకవర్గాన్ని అభివృద్ధి అందరి సహకారంతో అభివృద్ధి చేశామన్నారు. ఇదే క్రమంలో భవిష్యత్తులో తనకు మద్దతుగా నిలిచి మన ప్రాంత అభివృద్ధికి దోహదపడాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో క్లిష్ట లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్స విజయవంతం

- అభినందించిన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్



పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 23 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లాలోని వెన్నెంపల్లి గ్రామానికి చెందిన 29 ఏళ్ల మహిళ గత కొంత కాలంగా కడుపు కుడి వైపున తీవ్రమైన నొప్పితో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందింది. వైద్య పరీక్షల్లో ఆమెకు గాల్ బ్లాడర్లో 14 మిల్లీమీటర్ల రాయి (స్టోన్) ఉన్నట్టు నిర్ధారణ అయింది. గతంలో ఆమెకు నాలుగు ప్రధాన శస్త్రచికిత్సలు జరగడం వల్ల ఈసారి చేయాల్సిన ఆపరేషన్ అత్యంత క్లిష్టమైనదిగా మారింది.అయితే, అన్ని జాగ్రత్తలు తీసుకుని అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో డా. అమర్ సింహా రెడ్డి (లాప్రోస్కోపిక్ సర్జన్) ఆధ్వర్యంలో లాప్రోస్కోపిక్ కొలిసిస్టెక్టమీ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఈ ఆపరేషన్లో డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ విష్ణు చంద్రిక, డాక్టర్ స్వాతి, డాక్టర్ భవాని తదితరులు కీలక పాత్ర పోషించారు.ఈ సందర్భంగా శస్త్రచికిత్సలో పాల్గొన్న వైద్య బృందాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానంతో క్లిష్టమైన శస్త్రచికిత్సలు సైతం విజయవంతంగా నిర్వహిస్తున్నామని, ప్రజలు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## పెగడపల్లి ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం



కాల్వ శ్రీరాంపూర్/ పెద్దపల్లి జిల్లా/ డిసెంబర్ 23/ అక్షరం న్యూస్:మండలంలోని పెగడపల్లి గ్రామ నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ పత్తి శ్రీనివాస్ రెడ్డి ని మండల కేంద్రంలో మంగళవారం ఆర్ఎంపి వైద్యులు జనగామ మల్లేష్, సార్ల శ్రీనివాస్, బత్తుల రాజు, వొడ్నాల అజయ్ శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా సన్మానించిన వారు మాట్లాడుతూ గ్రామ పాలన బాధ్యతలను ప్రజల ఆశలకు అనుగుణంగా నిర్వహించాలని ఆకాంక్షించారు గ్రామ అభివృద్ధిలో ఉప సర్పంచ్ పత్తి శ్రీనివాస్ రెడ్డి పాత్ర ఎంతో కీలకమని అన్నారు

## జీవాలకు నట్టల నివారణ మందుల పంపిణీ



కాల్వ శ్రీరాంపూర్/ పెద్దపల్లి జిల్లా/ డిసెంబర్ 23 / అక్షరం న్యూస్:మండలంలోని జాఫర్ ఖాన్ పేట గ్రామంలో గొర్రెలు, మేకలకు మంగళవారం గ్రామ సర్పంచ్ యాదగిరి జోష్ణ శ్రీనివాస్ పశు వైద్య సిబ్బందితో కలిసి మందులను పంపిణీ చేశారు జీవాలు ఆరోగ్యంగా ఉండి వ్యాధుల బారిన పడకుండా రక్షించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎండి పాషా తదితరులు ఉన్నారు

## గోదావరిఖనిలో ఆదర్శ నేత్రదానం..!

- విషాదంలోనూ నేత్రదానం ఇద్దరికి చూపు



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని సంజయ్ గాంధీ నగర్కు చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు సిరిమల్ల కొమురయ్య (75) సోమవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు. ఇంటి పెద్దను కోల్పోయిన బాధలోనూ ఆయన కుటుంబం మానవత్వానికి పెద్దపీట వేసింది. మృతుడు కొమురయ్య కార్నియాలను మంగళవారం దానం చేసి ఇద్దరు అంధులకు చూపును అందించారు.భార్య లక్ష్మీ, కొడుకులు%-%కోడళ్ళు మల్లేష్%-%రమ్య, సంపత్-రేఖ, శ్రీకాంత్-భవాని, సంధ్య-గంగరాజు సమ్మతితో సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో కార్నియాలను సేకరించి హైదరాబాద్కు తరలించారు. విషాద సమయంలోనూ సేవాభావాన్ని చాటిన కొమురయ్య కుటుంబానికి పలువురు జోహార్లు అర్పించారు. నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి. శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, కే.ఎస్.వాసు, వెద్దీ అనంతరాములు, కవిత, రామన్న, రఘురాం తదితరులు అభినందించారు.

# రవిబాబు మరో ఆసక్తికర సినిమా

**నేడు వివరాలు వెల్లడిస్తామని ప్రకటన**



క్రియేటివ్ డైరెక్టర్ రవిబాబు మరోసారి ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచే ప్రకటన చేశారు. ఇటీవల ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన 'ఏనుగు తొండం ఘటికాచలం' సినిమా థియేటర్లకు కాకుండా నేరుగా ఈటీవీ విన్ ఓటీటీలో విడుదలైన విషయం తెలిసిందే. ఆ సినిమా తర్వాత ఇప్పుడు రవిబాబు తన కొత్త ప్రాజెక్ట్‌ను అధికారికంగా అనౌన్స్ చేస్తూ ఆసక్తికరమైన అప్డేట్ ఇచ్చారు. తాజాగా ఈ కొత్త సినిమాకు సంబంధించిన కాన్సెప్ట్ పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఆ పోస్టర్ చూడగానే ఇది సాధారణ సినిమాకాదు, పూర్తిగా భిన్నమైన కథతో రూపొందుతున్న సినిమా అనే ఫీలింగ్ కలుగుతోంది. వింతగా, మిస్టీరియస్‌గా ఉన్న పోస్టర్ సినిమా క్రైమ్ థ్రిల్లర్ జానర్‌లో ఉండబోతుందని స్పష్టమైన సంకేతాలు ఇస్తోంది.

రవిబాబు స్టైల్‌కు తగ్గట్టుగా ఈ సినిమా కూడా కొత్త ఆలోచనలతో ప్రేక్షకులను ఆశ్చర్యపరచనుందనే అంచనాలు మొదలయ్యాయి. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను బుధవారం ఉదయం 10:30 గంటలకు వెల్లడించనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. సినిమా టైటిల్‌తో పాటు నటీనటులు, సాంకేతిక బృందం వివరాలను ఒకేసారి బయటపెట్టనున్నారు. దీంతో రవిబాబు అభిమానులతో పాటు సినీ వర్గాల్లో కూడా ఈ అప్డేట్ కోసం ఆసక్తి నెలకొంది. ఈ ప్రాజెక్ట్‌ను ఫ్లయింగ్ ఫ్రాగ్స్ సంస్థ, సురేష్ ప్రొడక్షన్స్ కలిసి నిర్మిస్తున్నాయి. ఈ రెండు ప్రతిష్టాత్మక బ్యానర్లు ఒకే ప్రాజెక్ట్ కోసం చేతులు కలపడం సినిమాపై మరింత నమ్మకాన్ని పెంచుతోంది. కంటెంట్‌కు పెద్దపీట వేసే ఈ బ్యానర్ల నుంచి ఒక నాణ్యమైన సినిమా రాబోతుందనే టాక్ వినిపిస్తోంది. ఇప్పటివరకు డిఫరెంట్ కాన్సెప్ట్స్, వినూత్న కథలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న రవిబాబు, ఈసారి కూడా అదే స్థాయిలో ఒక కొత్త క్రైమ్ కథను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారని తెలుస్తోంది.

# బెట్టింగ్ యాప్‌ల ప్రచార వ్యవహారం

**సిఐడి విచారణకు హాజరైన మంచు లక్ష్మి**




నిషేధిత బెట్టింగ్ యాప్‌ల ప్రచార వ్యవహారానికి సంబంధించి సినీ నటి మంచు లక్ష్మి మంగళవారం హైదరాబాద్‌లోని సీఐడీ విచారణకు హాజరయ్యారు. లక్డీకపూల్‌లోని సీఐడీ కార్యాలయానికి చేరుకున్న ఆమెను ఈ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు గానూ అందిన పారితోషికం మరియు కమిషన్ల లావాదేవీలపై అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నిస్తున్నారు. గతంలోనే ఇదే కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా ఆమెను విచారించగా, ఇప్పుడు సీఐడీ అధికారులు మరిన్ని వివరాలను సేకరిస్తున్నారు. కాగా, ఇదే వ్యవహారంలో గతంలో టాలీవుడ్ ప్రముఖ నటులు విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్ వంటి వారు కూడా విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. సెలబ్రిటీల ప్రచారం కారణంగా సామాన్యులు ఈ బెట్టింగ్ యాప్‌ల బారిన పడుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో దర్యాప్తు సంస్థలు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.

# శివాజీ వ్యాఖ్యల రచ్చ

- దులిపేసిన సింగర్ చిన్మయి
- మా బాడీ..మా ఇష్టం అన్న అనసూయ
- శివాజీ తరపునే నేను క్షమాపణలు చెబుతున్నా: మనోజ్

నటుడు శివాజీ వ్యాఖ్యలపై సింగర్ చిన్మయి సోషల్ మీడియా వేదికగా ఘాటుగా స్పందించారు. హీరోయిన్లు చీరలు కట్టుకోవాలని, లేదంటే వారి 'సామాన్లు' కనిపిస్తాయని శివాజీ అనడాన్ని చిన్మయి తప్పుబట్టింది. ముఖ్యంగా 'దరిద్రపు ము?' వంటి బూతు పదాలను ప్రొఫెషనల్ వేదికలపై వాడటం ఏంటని శివాజీని ప్రశ్నించింది. సామాన్లు వంటి పదాలను కేవలం 'ఇన్సెల్స్' (స్త్రీ ద్వేషులు) మాత్రమే వాడుతుంటారని ఆమె విమర్శించింది. అంతేగాకుండా హీరోయిన్లు భారతీయ సంప్రదాయం పాటించాలని చెప్పిన శివాజీ.. తాను మాత్రం జీన్స్, హూడీలు ధరిస్తారు. సంప్రదాయం గురించి అంతగా మాట్లాడేటప్పుడు ఆయన కేవలం





ధోతీలు మాత్రమే కట్టుకోవాలి కదా? నుదుట బొట్టు పెట్టుకోవాలి, వివాహం అయినట్లు గుర్తుగా కంకణాలు, మెట్టెలు ధరించాలి కదా? అంటూ చిన్మయి ప్రశ్నించింది. ఒక సినిమాలో విలన్‌గా నటించిన శివాజీ.. బయట ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ద్వారా స్త్రీలను ద్వేషించే వ్యక్తులకు హీరోగా మారుతున్నారని ఆమె ఎద్దేవా చేసింది. ఒక బహిరంగ వేదికపై మహిళల పట్ల ఇలాంటి ప్రవర్తన ఉండటం నమ్మశక్యంగా లేదని, అసలు మహిళలను ఇక్కడ ఎలా చూస్తున్నారో అర్థమవుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చిన్మయి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట చర్చకు దారితీశాయి.

నటుడు శివాజీ వ్యాఖ్యలపై ఇప్పటికే సింగర్ చిన్మయి స్పందించగా.. తాజాగా యాంకర్, నటి అనసూయ కూడా శివాజీకి గట్టి కౌంటర్‌ను ఇచ్చింది. అనసూయ ఎక్స్ వేదికగా పోస్ట్ పెడుతూ.. ఇది మా బాడీ.. మీది కాదు. మాకు నచ్చినట్లు మేం ఉంటాం అంటూ శివాజీకి కౌంటర్ ఇచ్చారు. మహిళలకు తమకు నచ్చిన దుస్తులు వేసుకునే స్వేచ్ఛ ఉందని, వారి వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకోవడం తప్పని శివాజీ వ్యాఖ్యలను పలువురు తప్పుపట్టారు. ఈ వ్యాఖ్యలను తప్పుబడుతూ ఇప్పటికే సింగర్ చిన్మయి, అనసూయ శివాజీని విమర్శించగా.. తాజాగా మంచు మనోజ్ కూడా శివాజీ పేరు ఎత్తకుండానే ఆయనకు గట్టి కౌంటర్ ఇచ్చారు. మహిళలను కించపరిచేలా మాట్లాడటం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని మనోజ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ఒక లేఖ విడుదల చేశాడు. మహిళల దుస్తుల విషయంలో నీతులు చెప్పడం, వారిపై నైతిక బాధ్యత లేదు అని ఆరోపించడం అనేది చాలా పాత కాలపు ఆలోచన. ఇలాంటి వ్యాఖ్యలు తనను తీవ్ర నిరాశను కలిగించాయని మనోజ్ పేర్కొన్నారు. సమానత్వం, గౌరవం, వ్యక్తిగత స్వేచ్ఛ అనేవి చర్చించలేని అంశాలని మహిళల బట్టలపై తీర్పు ఇచ్చే అధికారం ఎవరికీ లేదని ఆయన తేల్చి చెప్పారు. మహిళలను కించపరిచేలా వస్తువులుగా చూస్తూ మాట్లాడిన ఆ సీనియర్ నటుడి తరపున నేను క్షమాపణలు చెబుతున్నాను. పబ్లిక్ ఫిగర్స్‌గా ఉన్నవారు సమాజంపై తమ మాటల ప్రభావం ఉంటుందని గుర్తించి బాధ్యతగా మాట్లాడాలని ఆయన హితవు పలికారు. హిళలకు ఎప్పుడూ గౌరవం, సమానత్వం దక్కాలి. ఇలాంటి విషయాల్లో మౌనంగా ఉండటం సరైన పద్ధతి కాదు. మనోజ్ కుమార్ తన పోస్ట్‌ను ముగించాడు.



# చరిత్ర సృష్టించిన దీప్తి శర్మ..

ఐసీసీ మహిళల టీ20ఐ ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ ఆల్ రౌండర్ దీప్తి శర్మ నంబర్ వన్ బౌలర్‌గా నిలిచింది. ఇదిలా ఉండగా, బ్యాట్స్‌మెన్ వన్డే ర్యాంకింగ్స్‌లో స్మృతి మంధాన నంబర్ వన్ స్థానాన్ని కోల్పోయింది. దీప్తి శర్మ తొలిసారిగా టీ20ఐ అంతర్జాతీయ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ బౌలర్‌గా నిలిచింది. విశాఖపట్నంలో శ్రీలంకతో జరిగిన టీ20ఐ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో 4 ఓవర్లలో కేవలం 20 పరుగులు మాత్రమే ఇచ్చి 1 వికెట్ తీసిన దీప్తి, ఆస్ట్రేలియాకు చెందిన అన్నాబెల్ సదర్లాండ్‌ను అధిగమించి టాప్ బౌలర్‌గా నిలిచింది. ఇదిలా ఉండగా, దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో తిరిగి అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఐర్లాండ్‌తో జరిగిన స్వదేశీ వన్డే సిరీస్‌లో చివరి రెండు మ్యాచ్‌లలో సెంచరీలు చేసిన వోల్వార్ట్‌కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు కూడా లభించింది. ఈ ప్రదర్శనతో, వోల్వార్ట్ తన కెరీర్‌లో అత్యుత్తమ రేటింగ్‌ను సాధించింది. స్మృతి మంధానను అధిగమించి నంబర్ 1 స్థానాన్ని ఆక్రమించింది. నిజానికి, లారా వోల్వార్ట్ ఇంతకు ముందు కూడా ఈ స్థానాన్ని ఆక్రమించింది.

# ఎఐతో పెళ్లి వీడియో

**అభిమానులను ఆట పట్టించిన జగపతిబాబు**



టాలీవుడ్‌లో శోభన్ బాబు తర్వాత అంతటి ఫ్యామిలీ హీరో ఇమేజ్ సంపాదించుకున్న నటుడు జగపతి బాబు. వరుస సూపర్ హిట్ చిత్రాలతో మహిళా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న ఆయన, సెకండ్ ఇన్నింగ్స్‌లో విలన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఊహించని స్థాయిలో సత్తా చాటుతున్నారు. అలాంటి సీనియర్ హీరో తాజాగా తన ఇంట్లో ఒక పెద్ద శుభకార్యం జరిగిందంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. తన రెండో కూతురి పెళ్లి జరిగిపోయిందంటూ జగపతి బాబు షేర్ చేసిన వీడియో నెట్టింట వేగంగా వైరల్ అయింది. సాధారణంగా సెలబ్రిటీల ఇంట్లో పెళ్లి అంటే భారీ ఏర్పాట్లు, ఆర్భాటం ఉంటాయి. కానీ జగపతి బాబు మాత్రం చాలా సింపుల్‌గా మా రెండో అమ్మాయి పెళ్లయి పోయిందోచ్ అంటూ వీడియోను షేర్ చేయడంతో అభిమానులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. నిజంగానే పెళ్లి జరిగిందా? లేక సరదాగా చేసిన పోస్టా? అన్న సందేహాలు నెటిజన్లలో మొదలయ్యాయి. ఈ సస్పెన్స్‌కు క్లారిటీ వచ్చింది. జగపతి బాబు షేర్ చేసిన వీడియో అసలు నిజమైన పెళ్లి వీడియో కాదు. అది పూర్తిగా ఏఐ టెక్నాలజీతో రూపొందించిన క్రియేటివ్ కంటెంట్ అని తేలింది. టెక్నాలజీ ఎంతగా అభివృద్ధి చెందిందో చూపించడమే కాకుండా, తన అభిమానులను సరదాగా ఆటపట్టించాలన్న ఉద్దేశంతోనే ఈ వీడియోను షేర్ చేసినట్లు తెలుస్తోంది. జగపతి బాబు ఇప్పటికే తన పెద్ద కూతురు పెళ్లిని చాలా నిరాడంబరంగా, విదేశీయుడితో జరిపించిన విషయం తెలిసిందే. అలాగే తన పిల్లల విషయంలో ఆయన ఎంతో స్వేచ్ఛనిచ్చే తండ్రిగా కూడా పేరుంది. గతంలో ఇచ్చిన పలు ఇంటర్వ్యూల్లో తన రెండో కుమార్తెకు పెళ్లి చేసుకోవాలన్న ఆసక్తి లేదని, అది పూర్తిగా ఆమె వ్యక్తిగత నిర్ణయమని ఆయన స్పష్టంగా చెప్పారు. 'నా పిల్లలు ఏం చేయాలనుకుంటారో అది వారి ఇష్టం. పెళ్లి అనేది వారి ఛాయిస్. నేను ఎప్పుడూ ఒత్తిడి చేయను' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు అప్పట్లో ప్రశంసలు అందుకున్నాయి. మొత్తానికి పెళ్లి కబురు అనుకుని సంబరపడ్డ అభిమానులకు ఇది ఒక స్వీట్ షాక్‌గా మారింది.

# హీరోయిన్ల డ్రెస్సింగ్‌పై శివాజీ వ్యాఖ్యలు

**దుమారం రేపుతున్న నటుడి కామెంట్స్**



హీరోయిన్‌ల అందం వాళ్లు వేసుకునే డ్రెస్‌లలో ఉంటుందని నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. నిండుగా దుస్తులు వేసుకుంటేనే గౌరవం ఉంటుందన్న ఆయన వ్యాఖ్యలపై పలువురు సెలబ్రిటీలు మండిపడుతున్నారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన 'దండోరా' ఈనెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యం లో ఏర్పాటుచేసిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో శివాజీ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఈవెంట్‌లో యాంకర్ డ్రెస్ సెన్స్ బాగుందని చెప్పిన శివాజీ హీరోయిన్‌ల దుస్తుల గురించి మాట్లాడారు. నటీమణులు కొంచెం డ్రెస్ సెన్స్ పాటించాలి. ఇలా చెబుతున్నందుకు ఏమనుకోవద్దు. మీ అందం మొత్తం నిండుగా వేసుకొనే దుస్తుల్లోనే ఉంటుంది. ఫ్యాషన్ దుస్తులు వేసుకున్నప్పుడు అందరూ బాగున్నాయనే అంటారు. కానీ, లోపల తిట్టుకుంటారు. స్త్రీ అంటే ప్రకృతి. ఎంత అందంగా ఉంటే అంత గౌరవం పెరుగుతుంది మా అమ్మ.. అంటే నటి సావిత్రి ఇప్పటికీ నిండైన రూపంతో గుండెల్లో కనబడుతూ ఉంటుంది. అప్పట్లో సౌందర్య ఈ జనరేషన్‌లో రష్మిక చక్కగా ఉంటారు. గ్లామర్ ఉండాలి.. కానీ దానికి ఒక హద్దు ఉండాలి. స్వేచ్ఛ అనేది అదృష్టం. దాన్ని కోల్పోవద్దు. ప్రపంచ వేదికలపై కూడా చీర కట్టులో వచ్చినవారికే విశ్వసుందరి కిరీటాలు వచ్చాయని శివాజీ అన్నారు. అయితే ఆయన వ్యాఖ్యలు దుమరాం రేపాయి. డ్రెస్సుల గురించి చులకనగా మాట్లాడారని మండిపడుతున్నారు. ఆయన మాట్లాడుతూ నేటితరం హీరోయిన్ల గ్లామర్ ప్రదర్శనపై ఘాటు విమర్శలు చేశారు.

## ఫిబ్రవరి 13 నుంచి టాలీవుడ్ ప్రో లీగ్..

తెలుగు సినీ, క్రీడాభిమానులకు ఇదో డబుల్ బొనాంజా న్యూస్. ఒకేసారి ఇటు సినీ అభిమానులను అటు క్రికెట్ ఫ్యాన్స్‌ను అలరించే టీపీఎల్ టాలీవుడ్ ప్రో లీగ్‌కు సర్వం సిద్ధమైంది. ప్రముఖులు పాల్గొనే ఈ టోర్నీ ఫిబ్రవరి 13 నుంచి హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరగనుంది. మాదాపూర్ హెచ్ఐసీసీలో ఆదివారం ఈ లీగ్ ట్రోఫీని, జెర్సీని సినీ, క్రికెట్ ప్రముఖులు ఆవిష్కరించారు. దిగ్గజ క్రికెటర్లు కపిల్ దేవ్, వీరేంద్ర సెహ్వాగ్, సురేశ్ రైనాలతో పాటు సినీ నిర్మాత దిల్ రాజు, నటుడు సోనూ సూద్, సంగీత దర్శకుడు తమన్, నటి రాశీ ఖన్నా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కపిల్ దేవ్, వీరేంద్ర సెహ్వాగ్, దిల్ రాజు, సోనూ సూద్ కలిసి స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ ఆడారు. టాలీవుడ్.. క్రికెట్ పట్ల ఆసక్తి చూపడం అభినందనీయమన్నారు కపిల్‌దేవ్. హైదరాబాద్ అందమైన నగరమే కాదు, రుచికరమైన వంటకాలకు కేంద్రమని కొనియాడారు. సినీ నటులు, టెక్నీషియన్లు కలిసి క్రికెట్ లీగ్ ఆడటం మంచి పరిణామమన్నారు వీరేంద్ర సెహ్వాగ్. తెర మీద కనిపించే నటులతో పాటు తెర వెనుక ఉండి పని చేసేవారితో కలిసి టీపీఎల్ టోర్నీ జరుగుతుందన్నారు దిల్‌రాజు. ఆరు జట్లతో కూడిన ఈ ఫ్రాంచైజీ ఆధారిత లీగ్‌లో ప్రముఖ నిర్మాతలు జట్లకు యజమానులుగా వ్యవహరిస్తారని తెలిపారు.

## భారత ఆటగాళ్లపై ఐసీసీకి ఫిర్యాదు!

అండర్ 19 ఆసియా కప్ ఫైనల్లో భారత కుర్రాళ్లు నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించారని, వారిపై ఐసీసీకి ఫిర్యాదు చేస్తామని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) ఛైర్మెన్ మోహ్‌సిన్ నక్వీ తెలిపారు. ఐసీసీ రూల్స్ ప్రకారం రాజకీయాలకు క్రికెటర్లు దూరంగా ఉండాలని, కానీ భారత ఆటగాళ్లు తమ పట్ల అనుచితంగా ప్రవర్తించారని నక్వీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మైదానంలో కూడా తమ ఆటగాళ్లను తరుచూ రెచ్చగొట్టారని తెలిపారు. భారత ఆటగాళ్లపై అధికారికంగా ఐసీసీకి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఆదివారం జరిగిన అండర్ 19 ఆసియాకప్ 2025 ఫైనల్లో పాకిస్థాన్ అండర్ 19 టీమ్ 191 పరుగుల భారీ తేడాతో భారత్‌ను చిత్తు చేసిన సంగతి తెలిసిందే. ఈ విజయం నేపథ్యంలో సోమవారం ఇస్లామాబాద్‌లో ప్రధాని షెహ్‌బాజ్ షరీఫ్‌ను పాకిస్థాన్ అండర్ 19 టీమ్ కలిసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మోహ్‌సిన్ నక్వీ అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. భారత ఆటగాళ్ల తీరును తప్పుబట్టాడు. ఫైనల్ అనంతరం మోహ్‌సిన్ నక్వీ చేతుల మీదుగా రన్నరప్ మెడల్స్ స్వీకరించేందుకు భారత అండర్ 19 టీమ్ ఆటగాళ్లు నిరాకరించారు. దాంతో ఐసీసీ అసోసియేట్ డైరెక్టర్ ముబష్శిర్ ఉస్మానీ చేతుల మీదుగా భారత ఆటగాళ్లు మెడల్స్ అందుకున్నారు. ఈ ఘటనపై నక్వీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రధానితో సమావేశం అనంతరం నక్వీ భారత ఆటగాళ్లపై మండిపడ్డాడు. సీనియర్ ఆటగాళ్ల ఆసియా కప్ సందర్భంగా కూడా నక్వీ చేతుల మీదుగా టైటిల్ అందుకునేందుకు భారత ఆటగాళ్లు నిరాకరించారు. దాంతో నక్వీ ట్రోఫీని తన వెంట తీసుకెళ్లాడు. ఇప్పటి వరకు భారత్‌కు అందజేయలేదు. ఈ ఘటనపై ఇరు జట్లు ఐసీసీకి ఫిర్యాదు చేశాయి. భారత ఆటగాళ్ల వ్యవహార శైలిని పాకిస్థాన్ అండర్ 19 టీమ్ మెంటార్ సర్ఫరాజ్ అహ్మద్ కూడా తప్పుబట్టాడు. భారత కుర్రాళ్లు క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించారని మండిపడ్డాడు. 'గతంలో మేం క్రికెట్‌ను గౌరవించే భారత జట్టుతో ఆడాం. కానీ ఈ కుర్రాళు ప్రవర్తించిన తీరు అగౌరవంగా ఉంది. గెలుపు సంబరాలు గౌరవప్రదంగా ఉండాలని నేను మా ఆటగాళ్లకు చెప్పాను. మా కుర్రాళ్లు ఈ ఫార్మాట్‌లో తమ సామర్థ్యాన్ని నిరూపించుకోవాలని నేను ఆశించాను. మా ఆటగాళ్లకు నేను చెప్పింది ఒక్కటే.. మీ మీద మీరు నమ్మకం ఉంచండి, ప్రత్యర్థులు ఏం చేసినా పట్టించుకోవద్దని చెప్పాను. క్రీడల పట్ల భారత్ తీరు సరిగ్గా లేదు.

## అందరిలోనూ క్వాంటమ్ టెక్నాలజీపై ఆలోచన

- **ఆధునిక పరిశోధల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ**
- **టెక్ విద్యార్థులతో క్వాంటమ్ టాక్' నిర్వహించిన చంద్రబాబు**

అమరావతి,డిసెంబర్23 ప్రస్తుతం అందరూ క్వాంటమ్ టెక్నాలజీ గురించే ఆలోచిస్తున్నారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఆధునిక పరిశోధల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఉంటుందని చెప్పారు. వేలాది టెక్ విద్యార్థులతో ఆన్‌లైన్‌లో 'క్వాంటమ్ టాక్' నిర్వహించిన సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. అన్ని రంగాల్లోనూ క్వాంటమ్ కంప్యూటింగ్ పనిచేయబోతోందన్నారు. క్యూబిట్, వైసర్ సంస్థలతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 1970లో చైనా ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చింది. 1991లో భారత్‌లో ఆ సంస్కరణలు వచ్చాయి. ఆ తర్వాత ఎక్కడా వెనక్కి తిరిగి చూడలేదు. వ్యవసాయ రంగంలో సంస్కరణలతో ఆర్థికాభివృద్ధికి ముందడుగు పడింది. హరిత విప్లవంతో దేశ స్థితిగతులు సమూలంగా మారాయి. ఆహార ధాన్యాల విషయంలో భారత్ స్వయం సమృద్ధి సాధించింది. సామాన్యుల సాధికారతే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం సంస్కరణలు తీసుకొస్తోంది. విశాఖకు చాలా ఐటీ కంపెనీలు వస్తున్నాయి. భవిష్యత్తులో నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి ఆ నగరం చిరునామాగా మారబోతోంది. తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాం అని చంద్రబాబు వివరించారు. సక్సెస్ అయిన ఫార్ములానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మళ్లీ తెరపైకి తీసుకువచ్చారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఐటీని ప్రమోట్ చేస్తూ ఎలాంటి ప్రణాళికలు రచించారో... ఇప్పుడు క్వాంటం, ఏఐను ప్రమోట్ చేయడానికి అదే స్ట్రాటజీని అవలంభిస్తున్నారు. అంతర్జాతీయంగా మారుతున్న పరిణామాలు, జాతీయ స్థాయిలో తీసుకున్న పాలసీలను అందిపుచ్చుకునేలా ఏపీ యువతను ముఖ్యమంత్రి సిద్ధం చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఐటీ కంపెనీలకు అవసరమైన నిపుణులను, ఉద్యోగులను అందించేందుకు పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ కాలేజీలను చంద్రబాబు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు విభజిత ఏపీలో క్వాంటం, ఏఐ, డీప్ టెక్ కంపెనీలకు అవసరమైన నైపుణ్యం ఉన్న హ్యూమన్ రిసోర్సెస్‌ను బిల్డప్ చేస్తున్నారు.

# సూర్యవంశీని ఎగతాళి చేసిన పాక్ ఫ్యాన్స్..



ఆసియాకప్ అండర్ 19 టోర్నీలో పాకిస్థాన్ విజేతగా నిలిచింది. గత ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన ఫైనల్లో 191 పరుగుల భారీ తేడాతో భారత్‌ను చిత్తు చేసింది. అయితే ఈ మ్యాచ్ అనంతరం టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ పట్ల పాకిస్థాన్ అభిమానులు అనుచితంగా ప్రవర్తించారు. కానీ వైభవ్ సూర్యవంశీ పరిణతి కనబర్చాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. ఈ మ్యాచ్ అనంతరం వైభవ్ సూర్యవంశీ స్టేడియం నుంచి బయటకు వస్తున్న క్రమంలో పాకిస్థాన్ అభిమానులు గట్టిగా అరుస్తూ అతన్ని ఎగతాళి చేశారు. సాధారణంగా కుర్రాళ్లు ఇలాంటి సందర్భాల్లో భావోద్వేగానికి గురవుతారు. అభిమానులతో గొడవపడుతారు. కానీ వైభవ్ సూర్యవంశీ కనీసం వారివైపు చూడను కూడా చూడలేదు. మౌనంగా అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అతని చర్యను భారత అభిమానులు కొనియాడుతున్నారు. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ బౌలర్ అలీ రజాతో వైభవ్ సూర్యవంశీ గొడవపడ్డాడు. వైభవ్ ఔటైన సమయంలో అలీ రజా నోటికి పని చెప్పగా.. వైభవ్ సూర్యవంశీ తన షూ చూపిస్తూ సైగలు చేశాడు. ఈ ఘటనపై వివాదం చెలరేగింది. ఫైనల్లో భారత్ ఓడినప్పటికీ ఈ టోర్నీ ఆసాంతం ఆకట్టుకుంది. వైభవ్ సూర్యవంశీ 5 ఇన్నింగ్స్‌ల్లో 182 స్ట్రైక్‌రేట్‌తో మొత్తం 261 పరుగులు చేశాడు. లీగ్ దశలో పాకిస్థాన్‌పై కూడా భారత్ విజయం సాధించింది. కానీ ఫైనల్లో అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ అండర్ 19 టీమ్ నిర్ణీ 50 ఓవర్లలో 8 వికెట్లకు 347 పరుగుల భారీ స్కోర్ చేసింది. సమీర్ మిన్హాస్(113 బంతుల్లో 17 ఫోర్లు, 9 సిక్స్‌లతో 172) భారీ శతకంతో రాణించాడు. అనంతరం భారత్ అండర్ 19 టీమ్ 26.2 ఓవర్లలో 156 పరుగులకు ఆలౌటైంది. అలీ రాజా(4/42) నాలుగు వికెట్లు తీయగా.. మహమ్మద్ సయ్యమ్(2/38), అబ్దుల్ సుభమ్(2/29), హుజైఫా అషాన్(2/12) రెండు వికెట్లు పడగొట్టాడు.

## విజయ్ హజారే ట్రోఫీలో కోహ్లి, రోహిత్..



ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీకి రంగం సిద్ధమైంది. బుధవారం నుంచి ఈ టోర్నీకి తెరలేవనుంది. 15 ఏళ్ల సుదీర్ఘ సమయం తర్వాత భారత క్రికెట్ దిగ్గజాలు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ ఈ టోర్నీ బరిలోకి దిగుతున్నారు. న్యూఢిల్లీ తరపున విరాట్ కోహ్లి, ముంబై తరపున రోహిత్ ఆడనున్నారు. ఇప్పటికే ఈ ఇద్దరు ఆటగాళ్లు ఆయా జట్లతో కలిసి సన్నాహకాలు మొదలుపెట్టారు. ఈ ఇద్దరూ తమ జట్ల తరపున తొలి రెండు మ్యాచ్‌లు ఆడనున్నారు. కోహ్లి, రోహిత్ శర్మతో పాటు రిషభ్ పంత్ (ఢిల్లీ కెప్టెన్), శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, అర్ష్‌దీప్ సింగ్ (పంజాబ్), మహమ్మద్ షమీ (బెంగాల్), హార్దిక్ పాండ్యా (బరోడా) వంటి స్టార్ ఆటగాళ్లు కూడా తమ రాష్ట్ర జట్ల తరపున బరిలోకి దిగుతున్నారు. అంతర్జాతీయ మ్యాచ్‌లు లేని సమయంలో సెంట్రల్ కాంట్రాక్ట్ ఉన్న ఆటగాళ్లు తప్పనిసరిగా దేశవాళీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ తెచ్చిన కొత్త నిబంధన కారణంగా భారత ఆటగాళ్లు బరిలోకి దిగుతున్నారు. దాంతో ఈ టోర్నీకి క్రేజ్ నెలకొంది. డిసెంబర్ 24 నుంచి జనవరి 18 వరకు ఈ టోర్నీ జరగనుంది. జనవరి 12 నుంచి నాకౌట్ మ్యాచ్‌లు జరగనుండగా.. జనవరి 18న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. మొత్తం 38 జట్లు బరిలోకి దిగుతున్నాయి. బెంగళూరు వేదికగా ఆంధ్ర జట్టుతో ఢిల్లీ తొలి మ్యాచ్ ఆడనుంది. ఆంధ్ర జట్టుకు ఆల్‌రౌండర్‌గా నితీష్ కుమార్ రెడ్డి కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. అయితే ఈ మ్యాచ్‌కు ప్రేక్షకుల అనుమతి లేదు. ఐపీఎల్ 2025 సీజన్ విజయానంతరం చిన్నస్వామి స్టేడియం బయట జరిగిన తొక్కిసలాట నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. కనీసం 2000 నుంచి 3000 మంది అభిమానులను అయినా లోపలికి అనుమతించాలని కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ కోరగా.. రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించింది. క్రిస్మస్ సెలవుల నేపథ్యంలో అభిమానులు భారీగా తరలివచ్చే అవకాశం ఉండటంతో భద్రతా కారణాల రీత్యా అనుమతి నిరాకరించారు. ఈ మ్యాచ్ వేదికను కూడా చిన్నస్వామి నుంచి బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌కు తరలించారు. విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్‌లు స్టార్ స్పోర్ట్స్‌తో పాటు జియో హాట్ స్టార్ వేదికగా ప్రసారం కానున్నాయి. లీగ్ దశలో అన్ని మ్యాచ్‌లకు ప్రత్యక్ష ప్రసారం లేదు. కేవలం అహ్మదాబాద్, రాజ్‌కోట్ వేదికగా జరిగే మ్యాచ్‌లు మాత్రమే ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. దాంతో కోహ్లి, రోహిత్ మ్యాచ్‌లను చూసే అవకాశం అభిమానులకు లేకుండా పోయింది. 38 జట్లు ఉండటం.. ఒకే రోజు 19 మ్యాచ్‌లు ఒకే సమయంలో ప్రారంభం కానుండటంతో బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. నాకౌట్ మ్యాచ్‌లు ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి.

# మహిళా క్రికెటర్ల మ్యాచ్ ఫీజులు భారీగా పెంపు



దేశవాళీ క్రికెట్‌లో మహిళా క్రికెటర్లకు బీసీసీఐ గుడ్ న్యూస్ చెప్పింది. మహిళా క్రికెటర్లు, మ్యాచ్ అధికారుల ఫీజులను రెట్టింపుకన్నా ఎక్కువగా పెంచింది. దీంతో క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకున్న అమ్మాయిల ఆర్థిక భద్రత మరింత బలపడనుంది. ఇటీవల భారత్ తొలిసారిగా మహిళల వన్డే ప్రపంచకప్‌ను గెలుచుకోవడం చారిత్రక ఘట్టంగా నిలిచిన నేపథ్యంలో కీలక నిర్ణయాన్ని బీసీసీఐ తీసుకుంది. ఈ పెంపుదలను బోర్డు అపెక్స్ కౌన్సిల్ అధికారికంగా ఆమోదం తెలిపింది. సవరించిన చెల్లింపు విధానం ప్రకారం మహిళల దేశవాళీ టోర్నీల్లో పాల్గొనే ఆటగాళ్లకు భారీగా ఫీజులు పెరిగాయి. సీనియర్ మహిళల దేశవాళీ వన్డే టోర్నమెంట్‌తో పాటు బహుళ రోజుల టోర్నీల్లో తుది జట్టులో చోటు దక్కించుకున్న ప్లేయర్లకు రోజుకు రూ.50 వేల మ్యాచ్ ఫీజు చెల్లించనున్నారు. ఇప్పటివరకు ఈ ఫీజు కేవలం రూ.20 వేలు మాత్రమే ఉండేది. ఇక రిజర్వ్ ఆటగాళ్లకు రోజుకు రూ.25 వేలు అందించనున్నారు. అంటే గతంతో పోలిస్తే రెట్టింపుకు పైగా పెరుగుదల నమోదైంది. అలాగే జాతీయ స్థాయి మహిళల టీ20 టోర్నీల్లోనూ ఫీజులు గణనీయంగా పెరిగాయి. ఈ టోర్నీల్లో తుది జట్టులో ఉన్న ఆటగాళ్లకు రోజుకు రూ.25 వేలు చెల్లిస్తారు. రిజర్వ్‌లకు రోజుకు రూ.12,500 ఇవ్వనున్నారు. ఈ విధంగా అన్ని ఫార్మాట్లలో ఆడే అగ్రశ్రేణి మహిళా క్రికెటర్లు ఒక సీజన్‌లో రూ.12 లక్షల నుంచి రూ.14 లక్షల వరకు సంపాదించే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఇది మహిళా క్రికెటర్లకు పెద్ద ఊరటగా మారనుంది. యువ క్రికెటర్లను కూడా బీసీసీఐ మర్చిపోలేదు. అండర్-23, అండర్-19 విభాగాల్లో ఆడే మహిళా క్రికెటర్లకు కూడా మ్యాచ్ ఫీజులు పెంచింది. ఈ విభాగాల్లో తుది జట్టులో ఉన్న ఆటగాళ్లకు రోజుకు రూ.25 వేలు చెల్లించనున్నారు. రిజర్వ్ ఆటగాళ్లకు రోజుకు రూ.12,500 అందిస్తారు. చిన్న వయసులోనే క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకుంటున్న అమ్మాయిలకు ఇది మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని క్రికెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. మరోవైపు దేశవాళీ క్రికెట్‌లో కీలక పాత్ర పోషించే మ్యాచ్ అధికారుల ఆదాయాన్ని కూడా బీసీసీఐ పెంచింది. అంపైర్లు, రిఫరీలకు రోజుకు రూ.40 వేల మ్యాచ్ ఫీజు చెల్లించనున్నారు. ఇక నాకౌట్ మ్యాచ్‌లకు అయితే మ్యాచ్ ప్రాధాన్యతను బట్టి రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు ఫీజు ఉంటుంది. దీని ప్రకారం ఒక అంపైర్ రంజీ ట్రోఫీ లీగ్ మ్యాచ్‌కు సుమారు రూ.1.60 లక్షలు సంపాదిస్తారు. అదే నాకౌట్ మ్యాచ్‌లకు అయితే రూ.2.5 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ఆర్జించే అవకాశం ఉంటుంది. మొత్తంగా చూస్తే మహిళల క్రికెట్‌కు బీసీసీఐ పెద్ద పీట వేస్తున్నట్లు ఈ నిర్ణయం స్పష్టంగా చెబుతోంది. మ్యాచ్ ఫీజుల పెంపుతో మహిళా క్రికెటర్లకు ఆర్థిక భరోసా పెరగడమే కాకుండా, దేశవాళీ స్థాయిలో మరిన్ని యువతులు క్రికెట్ వైపు ఆకర్షితులయ్యే అవకాశముందని విశ్లేషకులు చెబుతున్నారు. మహిళల ప్రపంచకప్ విజయం తర్వాత తీసుకున్న ఈ నిర్ణయం, భారత మహిళల క్రికెట్ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని క్రీడా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. మరోవైపు, ఇటీవల ముగిసిన అండర్-19 ఆసియా కప్‌లో ఆయుష్ మాత్రే నేతృత్వంలోని భారత జట్టు వరుసగా అన్ని మ్యాచ్‌లు గెలిచి కీలకమైన టైటిల్ పోరులో తడబడింది. పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్‌లో భారత్ 191 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. ఈ విషయాన్ని బీసీసీఐ సీరియస్‌గా తీసుకుంది. ఇటీవల అండర్-19 జట్టు ప్రదర్శనపై సోమవారం ఆన్‌లైన్‌లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో బోర్డు సభ్యులు చర్చించారు. టీమ్ పెర్ఫామెన్స్‌పై సమీక్ష అవసరమని నిర్ణయించారు.



## టీ20ల్లో వరల్డ్ రికార్డు సృష్టించిన ఇండోనేషియా బౌలర్

అంతర్జాతీయ టీ20 క్రికెట్ చరిత్రలో అపూర్వమైన ఘట్టం ఆవిష్కృతమైంది. ఇండోనేషియాకు చెందిన ఫాస్ట్ బౌలర్ గెడె ప్రియాందన ఒకే ఓవర్‌లో ఐదు వికెట్లు పడగొట్టి సరికొత్త ప్రపంచ రికార్డు సృష్టించాడు. టీ20 ఫార్మాట్‌లో ఇప్పటివరకు ఎవరికీ సాధ్యం కాని ఈ అద్భుత ఫీట్‌ను సాధించిన తొలి బౌలర్‌గా చరిత్రకెక్కాడు. బాలి వేదికగా కంబోడియాతో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో మంగళవారం ఈ సంచలనం చోటుచేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇండోనేషియా, ధర్మ కేసుమా అజేయ శతకం (110) సాయంతో 167 పరుగులు చేసింది. అనంతరం 168 పరుగుల లక్ష్య ఛేదనలో కంబోడియా 15 ఓవర్లు ముగిసేసరికి 5 వికెట్లకు 106 పరుగులతో ఫర్వాలేదనిపించింది. కానీ, 16వ ఓవర్ బౌలింగ్‌కు వచ్చిన ప్రియాందన మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. ప్రియాందన తన ఓవర్‌లోని తొలి మూడు బంతులకు 3 వికెట్లు తీసి హ్యాట్రిక్ నమోదు చేశాడు. నాలుగో బంతి డాట్ కాగా, చివరి రెండు బంతులకు మరో రెండు వికెట్లు పడగొట్టాడు.

చివరి రెండు బంతుల మధ్య ఒక వైడ్ ఉండడంతో ఈ ఓవర్లో ఒక అదనపు పరుగు మాత్రమే వచ్చింది. దీంతో కంబోడియా 107 పరుగులకే ఆలౌట్ కాగా, ఇండోనేషియా 60 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఇంతకుముందు టీ20ల్లో లసిత్ మలింగ, రషీద్ ఖాన్, జేసన్ హోల్డర్ వంటి దిగ్గజాలు ఒకే ఓవర్‌లో నాలుగు వికెట్లు తీసిన సందర్భాలు ఉన్నప్పటికీ, ఐదు వికెట్లు తీయడం ఇదే తొలిసారి. ప్రియాందన అసాధారణ ప్రదర్శన ప్రస్తుతం క్రికెట్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారింది.

## గ్రీన్‌ల్యాండ్‌పై కన్నేసిన ట్రంప్

- **జాతీయ భద్రత కోసమేనని కుంటిసాకులు**
- **ప్రత్యేక దూతగా జెఫ్ లాండ్రీ నియామకంపై డెన్మార్క్ ఆగ్రహం**

వాషింగ్టన్,డిసెంబర్23 డెన్మార్క్ అధీనంలోని గ్రీన్‌లాండ్‌ను కొనుగోలు చేస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో తాజాగా లూసియానా గవర్నర్ జెఫ్ లాండ్రీని గ్రీన్ ల్యాండ్‌కు ప్రత్యేక దూతగా నియమిం చడంపై విమర్శలు వెల్లువెత్తడంతో ట్రంప్ స్పందించారు. అమెరికాకు జాతీయ భద్రత నిమిత్తం గ్రీన్‌లాండ్ కావాలని.. ఖనిజాల కోసం కాదని అన్నారు. ఈ బాధ్యతను నిర్వర్తించడానికే ప్రత్యేక దూతగా జెఫ్ లాండ్రీని నియమించినట్లు తెలిపారు. యూఎస్‌తో పాటు మిత్ర దేశాల ప్రయోజనాల కోసం ఆయన పని చేస్తారన్నారు. గ్రీన్‌లాండ్‌కు జెఫ్ లాండ్రీని రాయబారిగా నియమించడంపై డెన్మార్క్, గ్రీన్‌ల్యాండ్ ఆగ్రహం వ్యక్తం చేశాయి. అమెరికా సహా అన్ని దేశాలతో కలిసి ముందుకు సాగుతామని.. కానీ మా భవితవ్యాన్ని మేమే నిర్ణయించుకుంటామని గ్రీన్‌లాండ్ ప్రధాని ప్రకటించారు. అమెరికాతో సహా ప్రతిఒక్కరూ డెన్మార్క్ రాజ్య ప్రాంతీయ సమగ్రతను గౌరవించాలని డెన్మార్క్ విదేశాంగ మంత్రి పేర్కొన్నారు. డెన్మార్క్‌లో భాగంగా గ్రీన్‌లాండ్ స్వయంప్రతిపత్తి కలిగిన దీవిగా కొనసాగుతోంది. గ్రీన్‌లాండ్‌లో రాగి, లిథియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. బ్యాటరీలు, ఎలక్ట్రిక్ వాహనాల్లో వీటి వినియోగం ఎక్కువగా ఉండటంతో అమెరికా వాటిపై దృష్టిపెట్టింది. 2016లో అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ట్రంప్ గ్రీన్‌లాండ్ కొనుగోలు ప్రతిపా దనను తెరపైకి తెచ్చారు. హ్యారీ ట్రూమాన్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో నూ ఆయన ఈ ద్వీపం కొనుగోలుకు ప్రతిపాదించారు. 100 మిలియన్ డాలర్ల విలువైన బంగారాన్ని ఇచ్చేందుకు సిద్ధమైనప్పటికీ దానిని డెన్మార్క్ తిరస్కరించింది. గ్రీన్‌లాండ్ అమ్మకానికి లేదని, భవిష్యత్తులోనూ అమ్మే ప్రసక్తే లేదని ఆ దేశ ప్రధాని మ్యూట్ బౌరప్ ఎగిడే ఇటీవల మరోసారి స్పష్టంచేశారు. అయినప్పటికీ అమెరికా తన తీరు మార్చుకోవట్లేదు. తన ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంది.

ik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem
Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609